తీవ్ర పేదరికం నుంచి 50వేల కుటుంబాలకు విముక్తి

- నవంబర్ నాటికి మిగిలిన వారినీ బయటకు తీసుకొస్తాం
- కేరళ సిఎం పినరయి విజయన్
- కార్పొరేట్లను బతిమాలకుండా రాష్ట్రప్రభుత్వమే చర్యలు

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 256 | విజయవాడ, శనివారం 19 ఏప్రిల్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 19 April 2025 | Rs



పంజాబ్ చేతిలో బెంగళూరు చిత్తు

- కదం తొక్కిన కింగ్స్ బౌలర్లు
- చతికిలపడ్డ ఛాలెంజర్స్ బ్యాటర్లు

8

గతం మరిచారా మోడీజీ !

నిధుల కోసం ఏడుస్తున్నారన్న ప్రధాని వ్యాఖ్యలపై స్టాలిన్ కౌంటర్

- గుజరాత్ సిఎంగా ఉన్నప్పటి ప్రకటనలు గుర్తు చేసుకోవాలంటూ హితవు
- అమిత్ షా తీరుపైనా ఆగ్రహం



చెన్నై : గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కేంద్రం నుండి నిధులు కావాలని కోరుతూ చేసిన ప్రకటనల గురించి ప్రధాని నరేంద్ర మోడీ గుర్తు తెచ్చుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల తమిళనాడు ప్రాతినిధ్యం తగ్గబోదని, నీట్ పరిధి నుండి తమిళనాడును మినహాయిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇవ్వగలరా అని ఆయన ప్రశ్నించారు. హిందీ భాషను తమిళనాడుపై రుద్దబోమని అమిత్‌షా వాగ్దానం చేయగలరా అని ప్రశ్నించారు. తిరువల్లూర్ జిల్లా పొన్నేరిలో ప్రభుత్వ కార్యక్రమంలో స్టాలిన్ మాట్లాడుతూ ప్రధానికి, హోం మంత్రికి పలు ప్రశ్నలు సంధించారు. ఇటీవల రామేశ్వరంలో పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ, తమిళనాడు వారు నిధుల కోసం ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. దానిపై స్టాలిన్ స్పందిస్తూ, "ఆయన అన్నది ఏమిటి? ఎంత ఇచ్చినా ఇక్కడున్న వారు ఏడుస్తున్నారు అన్నారు. అంటే వారు ఇచ్చేదానితో సంబంధం లేకుండా మేం ఏడుస్తున్నామని చెబుతున్నారు." ..."కానీ నేను ఒక్క విషయం ప్రధానికి గుర్తు చేయదలచుకున్నా, నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు చాచడానికి రాష్ట్రాలేమీ యాచకులు కాదంటూ మీరు (మోడీ) గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు అన్నారు. ఇప్పుడు నేను కేవలం దాన్ని అత్యంత వినయంగా, గౌరవంగా మీకు గుర్తు చేస్తున్నాను." అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరికొన్ని ప్రకటనలను స్టాలిన్ గుర్తు చేశారు. "గుజరాత్ ముఖ్యమంత్రిగా వుండగా మీరు ఏం మాట్లాడారు? గవర్నర్ల ద్వారా వారు సమాంతర ప్రభుత్వం నడుపుతున్నారని అప్పుడు ఎవరన్నారు? గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్న మోడీ అన్నారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తోందని అన్నారు." కేంద్ర ప్రభుత్వం నుండి తమిళనాడుకు నిధులు కావాలన్న డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, "మేం కూడా అదే డిమాండ్ చేసినపుడు మేం నిధుల కోసం ఏడుస్తున్నామని ఎలా అంటారు? మేమేమీ ఏడవడం లేదు, తమిళనాడు హక్కుల గురించి మాట్లాడుతున్నాం. నేను అలా ఏడ్చేవాడిని కాదు, మరొకరి కాళ్ల మీద పడి వేడుకునే వాడినీ కాదు. మనందరం చేతులు కలిపి, మన సంబంధాలు పెంచుకుంటూ మన హక్కుల కోసం వాణిని వినిపిద్దాం. దీన్ని మనకు ఎవరు నేర్పారు? మన నేత కరుణానిధి, ఆయన అడుగుజాడల్లోనే నేను నడుస్తున్నాను." అని చెప్పారు.

ఇటీవల చెన్నైలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించినప్పుడు, దృష్టి మళ్లించే ఎత్తుగడగా మనం కొన్ని అంశాలు లేవనెత్తుతుంటామని వ్యాఖ్యానించారు. స్టాలిన్ ఆ విషయాన్ని కూడా గుర్తుచేస్తూ, "ఈ మాట అన్నది ఎవరు? కేంద్ర హోం మంత్రి అమిత్ షా. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కోసం తమిళనాడు పోరాడుతోంది. రాష్ట్రం హక్కుల కోసం అడగడం తప్పా? మీరేమీ చేయని కారణంగానే, మేం మిగతా 7లో

ఒడిదుడుకుల్లో ఆహార పంటలు



సాగు, ఉత్పత్తుల్లో అస్థిరత్వం

మూడేళ్లుగా క్రమేపి గ్రాఫ్ నేల చూపులు

సుస్థిరతపై కానరాని 'విజన్'

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

వ్యసాయ ప్రధాన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల సాగు, ఉత్పత్తి తీవ్ర ఒడుదుడుకులనెదుర్కొంటున్నాయి. విభజనానంతర పదకొండేళ్లల్లో పంటల సేద్యం, దిగుబడుల్లో అస్థిరత చోటు చేసుకుంది. మరీ మూడేళ్ల నుంచి క్రమేపి గ్రాఫ్ నేల చూపులు చూస్తోంది. గోదావరి, కృష్ణా, పెన్నా మూడు డెల్టాలున్న కారణంగా ఆంధ్రా ధాన్యాగారంగా ఖ్యాతి గడించగా, ఆహారపంటల్లో ప్రధానంగా పేర్కొనే వరి సాగు, ఉత్పత్తి సైతం తీవ్ర ఒత్తిడికి గురవుతోంది. నవ్యాంధ్రలో తొలి ఐదేళ్లు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా, తదుపరి ఐదేళ్లు వైసిపి పాలన చేసింది. తిరిగి టిడిపి కూటమి సర్కారు రాజ్యంలోకొచ్చి ఏడాదవుతోంది. ఎవరు అధికారంలో ఉన్నా ఆహారధాన్యాల్లో స్థిరత్వం సాధించింది లేదు. సాగు, ఉత్పత్తుల్లో ఎత్తు పల్లాలే కనిపిస్తున్నాయి. కొత్తగా అధికారంలోకొచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ప్రణాళికలో ఎక్కడా ఆహారధాన్యాల సుస్థిరత సాధన ప్రస్తావన లేదు. 'విజన్' సాధనకు నిర్దేశించుకున్న పది సూత్రాల్లో ఐదవ అంశంగా 'ఫార్మర్-అగ్రిటెక్'ను పొందుపర్చారు. ప్రపంచ విపణిలో డిమాండ్ ఉన్న పంటలను పండించాలన్నారు. ఆయిల్‌పాం, పండ్ల తోటలు, ఆక్వా, ఇత్యాది పంటలనే ప్రోత్సహిస్తామన్నారు. గ్రోత్ ఇంజన్లుగా పేర్కొన్న పంటల్లో ఆహార పంటలకు ప్రాధాన్యమివ్వలేదు.

తిండి గింజలు

నవ్యాంధ్ర ఉనికిలోకొచ్చాక ఆహారధాన్యాల సాగు గరిష్ఠంగా 2020-21లో 107.57 లక్షల ఎకరాలు నమోదైంది. కనిష్ఠ సాగు 2023-24లో 83.10 లక్షల ఎకరాలు నమోదైంది. గరిష్ఠం, కనిష్ఠం.. రెండు రికార్డులూ వైసిపి పాలనలోనే నమోదయ్యాయి. కరోనా మహమ్మారి ఒకటవ దశ కాలంలో గరిష్ఠంగా ఆహం ధాన్యాల సేద్యం జరగడం విశేషం. ఆహారధాన్యాల దిగుబడి అత్యధికంగా 2019-20లో 175.12 లక్షల టన్నులు లభించాయి. గరిష్ఠంగా సేద్యం జరిగిన 2020-21లో 165.07 లక్షల టన్నులే వచ్చాయి. అత్యధిక ఉత్పత్తులొచ్చిన ఏడాదిలో సాగు 103.62 లక్షల ఎకరాలు. ఈ పదకొండేళ్లల్లో ఆహార మిగతా 7లో

రాష్ట్రంలో ఆహార ధాన్యాల సాగు, ఉత్పత్తి

సంవత్సరం	వరి ధాన్యం		మొత్తం ఆహార ధాన్యాలు	
	విస్తీర్ణం	ఉత్పత్తి	విస్తీర్ణం	ఉత్పత్తి
2014-15	59.85	126.83	99.07	160.02
2015-16	54.02	112.33	103.40	143.78
2016-17	52.62	120.03	99.25	149.21
2017-18	55.45	126.91	105.15	167.22
2018-19	55.20	123.52	100.57	149.56
2019-20	58.90	137.10	103.62	175.12
2020-21	63.80	130.89	107.57	165.07
2021-22	60.30	121.76	103.32	154.85
2022-23	53.22	126.30	92.00	168.49
2023-24	48.02	112.57	83.10	143.31
2024-25	51.87	125.10	92.90	159.29

- సాగు విస్తీర్ణం : లక్షల ఎకరాల్లో
- ఉత్పత్తి : లక్షల టన్నుల్లో

తప్పని డోలీమోతలు



కొండలరావును డోలీలో ఆసుపత్రికి తీసుకెళ్తున్న కుటుంబసభ్యులు

ప్రజాశక్తి- మాడుగుల (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం ఆవురువాడ పంచాయతీ సామలమ్మ కొండ శిఖర గ్రామమైన పశువుల బందకు చెందిన సేదరి కొండలరావు రెండు వారాల నుంచి జ్వరంతో బాధపడుతున్నాడు. జ్వరం తగ్గకపోవడంతో శుక్రవారం ఉదయం ఆ బాలుడిని గ్రామం నుంచి రావికమతం మండలం తాని నిమానుచెట్టు వరకూ సుమారు ఐదు కిలోమీటర్లు డోలీమోతతో మోసుకెళ్లారు. అక్కడి నుంచి బైక్ మీద 12 కిలోమీటర్ల దూరంలోని కొత్తకోట పిహెచ్‌సికి తరలించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడంతో గిరిజనులు రోగాలబారిన పడుతున్నారు. అనారోగ్యం పాలైన వారిని ఆస్పత్రికి తీసుకెళ్లాలంటే డోలీ మోతలే శరణ్యమవుతున్నాయి. పివిటిజి గ్రామమైన పశువులబందకు కనీసం ఆశా కార్యకర్త కూడా లేరు. తక్షణమే పశువులబంద గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఐదో షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.గోవిందరావు, ఇరట నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

1500 విద్యార్థి వీసాలు రద్దు

- పాలస్తీనా అనుకూల నిరసనల్లో పాల్గొన్నారంటూ ట్రంప్ సర్కారు చర్య

వాషింగ్టన్ : రెండోసారి అధికారం చేపట్టినప్పటి నుండి డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు 1500 విద్యార్థి వీసాలను రద్దు చేసింది. గత ఏడాది అమెరికా వ్యాప్తంగా కళాశాలలు, క్యాంపస్‌లలో పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు, నిరసనల్లో పాల్గొన్న వందలాదిమంది విద్యార్థులు, ఇటీవలే చదువు ముగిసిన గ్రాడ్యుయేట్లు ప్రధాన లక్ష్యంగా ఉన్నారు. వీరిలో చాలామంది వీసాలు రద్దు కాగా, అనేకమందిని అరెస్టు చేశారు. పాలస్తీనాతో పరోక్షంగా సంబంధాలున్న లేదా సోషల్ మీడియాలో గాజాకు మద్దతు ప్రకటించిన వారూ వున్నారు. వీరు కాలేజీ కేంపస్‌లలో యూదు వ్యతిరేకతను, హమాస్ భావాలను వ్యాప్తి చేస్తున్నారని ట్రంప్ ప్రభుత్వ ఆరోపణలను విద్యార్థులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు ఖండిస్తున్నారు. అమెరికాలో జరిగిన అనేక నిరసనల్లో యూదు కార్యకర్తలు, గ్రూపులు అగ్ర భాగాన నిలిచాయి.

2,400 కోట్ల 'ఉపాధి' బకాయిలు

- నిధుల కోసం పదేపదే విజ్ఞప్తులు
- స్పందించని కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం... ఏ పనులు దొరకని కాలంలో గ్రామీణ నిరుపేదలకు ఎంతో కొంత అండగా నిలవాలన్న లక్ష్యంతో రూపొందించిన చట్టం! కష్టం కాలంలో ఆ మాత్రం ఊరట కోసం కూడా రెక్కలు ముక్కలు చేసుకోవాల్సిందే! కానీ, ఈ చట్టం కింద చేపట్టే పనులకు కూడా ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయడం లేదు. దీంతో పెద్ద ఎత్తున బకాయిలు పేరుకుపోతున్నాయి,. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 'ఉపాధి హామీ' బకాయిలు రూ.2,400 కోట్లకు చేరాయి. ఇందులో కార్మికులకు చెల్లించాల్సిన మొత్తం 206 కోట్ల రూపాయలు కాగా, మిగిలినది మెటీరియల్ కోసం చెల్లించాల్సిన మొత్తంగా అధికారులు లెక్కలు తేల్చారు. సిమెంట్ రోడ్లు, గోకులం షెడ్లు, నీటి తొట్టెలు, ఇతర అనేక పనులు ఈ పథకంలో చేపట్టడంతో మెటిరియల్ వినియోగం పెరిగింది. దీంతో ఆ బకాయిలు పెరుగుతున్నాయి. బకాయిల మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినా ఫలితం లేదని సమాచారం.

'ఉపాధి' కార్మికుల ఆందోళనలు

ఉపాధి పథకంలో పేరుకుపోయిన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో గ్రామీణ కార్మికులు గత రెండు నెలలుగా ఆందోళనలు చేస్తున్నారు.

విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, గుంటూరు, అనంతపురం, కర్నూలు తదితర జిల్లాల్లో కలెక్టరేట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి నెలలో బకాయిలు చెల్లిస్తారని భావించినప్పటికీ కేంద్రం నుంచి బకాయిలకు అవసరమైన నిధులు విడుదల కాలేదు.

'జిందాల్' అక్రమ లాకౌట్

- కార్మికుల రాస్తారోకో

2

నేడు 'ఇ-చెక్'

- ప్రత్యేక కేంద్రాల ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ



శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో నిరసన ప్రదర్శన

వక్ఫ్ చట్టం రద్దయ్యే వరకు పోరాటం

- జాతీయ జెండాలు, నల్ల జెండాలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ రాష్ట్రంలో పలు చోట్ల ఆందోళనలు
- సిపిఎం, సిపిఐ, వైసిపి మద్దతు

3

ప్రధాని పర్యటనకు మంత్రులతో కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మే 2న అమరావతిలో పర్యటించనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రభుత్వం ఆరుగురు మంత్రులతో నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిర్వహణ కమిటీలో సభ్యులుగా పురపాలకశాఖ మంత్రి పి నారాయణ, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్, వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఉన్నారు. అలాగే వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్ రాష్ట్ర నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారని, అన్ని శాఖలనూ సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఏకరీతిగా ఉపాధ్యాయుల కేటాయింపు

- ఎపిటిఎఫ్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాలల్లో ఉపాధ్యాయుల కేటాయింపు ఏకరీతిగా ఉండాలని ఎపిటిఎఫ్ కోరింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయ రాజు, ఎస్ చిరంజీవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్య సంస్కరణల్లో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలు (యుపి), తల్లిదండ్రుల అభీష్టం మేరకు కొనసాగిస్తున్న బేసిక్ ప్రైమరీ పాఠశాలలపై వివక్ష తగదని తెలిపారు.

యుపిల్లో స్కూల్ అసిస్టెంట్లను కొనసాగించాలని కోరారు. హైస్కూల్ ఆవరణలోని ప్రాథమిక పాఠశాలల్లో 31 మంది విద్యార్థులకు నలుగురు టీచర్లతో బోధించి, బేసిక్ స్కూళ్లలో 31 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లతో బోధనా? అని పేర్కొన్నారు. బేసిక్ స్కూళ్లలో కనీసం ఇద్దరు టీచర్లను నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ఫౌండేషన్ స్కూళ్లలో 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. విద్యార్థులకు అనువైనచోట చదువుకునే స్వేచ్ఛ ఉండాలని, వివక్ష చూపి పాఠశాలలను బలవంతంగా విలీనం చేయడం సరికాదన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

కిడ్నీ వ్యాధితో బాలిక మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం (ఎన్‌టిఆర్ జిల్లా)



ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలంలో కిడ్నీ వ్యాధితో బాలిక మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... గోసవీడు దళితవాడకు చెందిన దంపతులు పల్లికంటి నాగరాజు, పుల్లమ్మల కుమార్తె అస్మిత (14) ఏడాదిగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. గత ఆరు నెలలుగా విజయవాడలో డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ నెల 15వ తేదీ వరకు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్న అస్మిత 16న ఇంటికి వెళ్లారు. ఊపిరితీసుకోవడంలో ఇబ్బంది పడుతుండడంతో 17న విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. గంపలగూడెం మండల వ్యాప్తంగా కిడ్నీ వ్యాధితో ఇప్పటివరకూ 30 మంది మృత్యువాత పడినట్లు సమాచారం.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

- రాజ్ కసిరెడ్డి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయంటూ సిఐడి నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాష్ట్ర ఐటి మాజీ సలహాదారు రాజ్ కసిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొందరిపై రాజకీయ కక్షతో వేధింపులకు పాల్పడే క్రమంలో ఈ కేసు నమోదు చేసిందన్నారు. తనను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపే కుట్ర జరుగుతోందన్నారు.

సిఆర్‌పిసి సెక్షన్ 160 కింద దర్యాప్తు అధికారులు తనకు పదేపదే నోటీసులు జారీ చేస్తున్నారని చెప్పారు. సెక్షన్ 164 కింద ఇతరులిచ్చే వాంగ్మూలాలను తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు దర్యాప్తు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 21న విచారణ చేయనుంది.

'జిందాల్' అక్రమ లాకౌట్

- కార్మికుల రాస్తారోకో



పరిశ్రమ ఎదుట నినాదాలు చేస్తున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి- కొత్తవలస (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా కొత్తవలస మండలం అప్పన్నపాలెం వద్దనున్న జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్ పరిశ్రమను యాజమాన్యం మూసేసింది. అక్రమ లాకౌట్ ప్రకటించి, కార్మికులను అర్ధాంతరంగా రోడ్డున పడేసింది. పరిశ్రమను గురువారం అర్ధరాత్రి నుంచి మూసివేసినట్లు గేటు ఎదుట నోటీసు అతికించింది. ముడిసరుకు ధర రెట్టింపు కావడం, కొరత, కరెంటు ఛార్జీల భారం వల్ల మూసివేస్తున్నట్లు కొత్తవలస యూనిట్ హెడ్ దినేష్ శర్మ ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న కార్మికులు శుక్రవారం ఉదయం పరిశ్రమ వద్దకు భారీగా చేరుకున్నారు. లాకౌట్ నేపథ్యంలో పరిశ్రమ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐటియు, టిఎన్‌టియుసి, వైఎస్‌ఆర్‌టియుసి ఆధ్వర్యాన పరిశ్రమ ఎదుట విశాఖ-శృంగవరపుకోట రహదారిపై కార్మికులు బైఠాయించారు. లాకౌట్ ఎత్తివేసి బేషరతుగా పరిశ్రమను తెరవాలని నినాదాలు చేశారు. లేకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాడు అప్పారావు, నమ్మి చినబాబు, టిఎన్‌టియుసి నాయకులు పిల్ల అప్పలరాజు, వైఎస్‌ఆర్‌టియుసి నాయకులు లగుడు వామాలు తదితరులు పాల్గొన్నారు.

గతేడాది కూడా

గత ఏడాది మే 17న ఇదే పద్ధతిలో ముడిసరుకు లేదని కారణం చూపించి రెండు నెలలకు పైగా పరిశ్రమను మూసేసింది. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో యాజమాన్యం వ్యవహరిస్తోంది. ఈ పరిశ్రమలో సుమారు 320 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు.

పరిశ్రమ లాకౌట్‌తో వీరంతా ఆందోళన చెందుతున్నారు. జిందాల్ పరిశ్రమ అక్రమ లాకౌట్ ఎత్తేసి, వెంటనే తెరిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.శంకర్రావు, కె.సురేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

రూ.1,095 కోట్లతో ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుల పనులు పూర్తి

- ట్రాన్స్‌కో సమీక్షలో సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దాదాపు రూ.1,095 కోట్ల వ్యయంతో చేపట్టిన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుల పనులను విజయవంతంగా పూర్తిచేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, కడప జోన్లలో ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పురోగతిని ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరి, గ్రిడ్ డైరెక్టర్ ఎకెవి భాస్కర్‌తో కలిసి శుక్రవారం విజయానంద్ వర్చువల్‌గా సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థను బలోపేతం చేయడంలో ట్రాన్స్‌కో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చడంలో, పంపిణీ సామర్థ్యాన్ని పెంచడంలో ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులు కీలకమని తెలిపారు. ప్రస్తుతం రూ.4,965 కోట్ల విలువైన 55 ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ పనులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల సుమారు రూ.3,407 కోట్ల విలువైన 10 ప్రధాన ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులకు ఆర్డర్లు ఎపి ట్రాన్స్‌కో విడుదల చేసిందని, ఇందులో ఎపిసిఆర్‌డిఎ పరిధిలో 400కెవి, 220కెవి లైన్‌ల మళ్లింపు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదనంగా రూ.5,323 కోట్ల విలువైన 47 పనులకు వివిధ ప్రభుత్వ పథకాల కింద టెండర్లు పిలిచామన్నారు. ట్రాన్స్‌కో ఆధునీకరణలో భాగంగా స్కాడా వ్యవస్థను, ఆటోమేషన్‌ను సబ్‌స్టేషన్లను ప్రవేశపెడుతోందన్నారు. ఇది రియల్‌టైమ్ మానిటరింగ్, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, విద్యుత్ నష్టాలను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. పట్టణ, పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను బలోపేతం చేస్తాయని, అలాగే సౌర, పవన విద్యుత్‌ను గ్రిడ్‌లో సమర్థవంతంగా కలపడానికి దోహదపడతాయని చెప్పారు. తద్వారా రాష్ట్ర పునరుత్పాదక, స్థిర విద్యుత్ దిశలో రాష్ట్రం గణనీయమైన పురోగతిని సాధిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన విద్యుత్ లక్ష్యాలకు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గిస్తూ, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేసే లక్ష్యంతో ట్రాన్స్‌కో ముందుకు సాగుతోందని వివరించారు. వేసవిలో రోజువారీ విద్యుత్ డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు(ఎంయు) డిమాండ్‌ను అందుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటోందన్నారు.

నేడు 'ఇ-చెక్'

- ప్రత్యేక కేంద్రాల ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే 'స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్'లో ఈ నెల థీమ్‌గా ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణ, పునర్వినియోగం అంశాలతో 'ఇ-చెక్' కార్యక్రమం చేపట్టనున్నారు. ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేసి పాడైపోయిన ఫోన్లు, టివిలు వంటి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఈ శనివారం (నేడు) 'ఇ-చెక్' కార్యక్రమాన్ని అందరూ పాటించాలని, అలాగే ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కాగా, ఇదే అంశంపై శుక్రవారం మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి నారాయణ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్, స్వచ్ఛాంధ్ర ఎమ్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపాలిటీల్లో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా వాడుకోవాలని, వీటి బాధ్యతను మెప్మా మహిళలకు అందించాలని సూచించారు. రాష్ట్రాన్ని వందశాతం స్వచ్ఛంగా మార్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా అందరూ పనిచేయాలన్నారు. ఇళ్లు, దుకాణాల్లో పాడైపోయిన సెల్‌ఫోన్లు, టివిలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను 'ఇ-చెక్' కేంద్రాల్లో ఇస్తే తగిన మొత్తం కూడా ఇస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 222 'ఇ-చెక్' కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అన్ని రోజులూ ఈ కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూస్తామని మంత్రి చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

మిట్టల్ క్యాప్టివ్ పోర్ట్ అనుమతులు రద్దు చేయాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం



డిఎల్.పురం ప్రాంతంలో క్యాప్టివ్ పోర్టు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న లోకనాథం తదితరులు

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం డిఎల్.పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ క్యాప్టివ్ పోర్టు ఏర్పాటు చేసుకునేందుకు ఈ నెల 3న రాష్ట్ర మంత్రివర్గం తెలిపిన ఆమోదాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. డిఎల్.పురం ప్రాంతంలో పోర్టు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని శుక్రవారం ఆయన పార్టీ నాయకులు, మత్స్యకారులతో కలిసి పరిశీలించారు. మత్స్యకారుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గం ఏకపక్షంగా మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు డిఎల్.పురం ప్రాంతంలో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం పూర్తిగా చట్ట ఉల్లంఘనే అవుతుందన్నారు. ఆ ప్రాంతంలోని మత్స్యకారుల అభిప్రాయాలు, జీవనోపాధి, మనోభావాలను దృష్టిలో పెట్టుకోకుండా, ఏకపక్షంగా కార్పొరేట్ కంపెనీకి 2.9 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని అప్పగించి పోర్టు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బంగారయ్యపేట, డిఎల్.పురం, అమలాపురం, బోయపాడు, రాజయ్యపేట గ్రామాల్లో నివసిస్తున్న మత్స్యకారులు సముద్రంలో చేపల వేటతో జీవనం సాగిస్తున్నారని, మిట్టల్ క్యాప్టివ్ పోర్టు ఏర్పాటు వల్ల వారు వేట చేయడానికి అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. దీంతో మత్స్యకారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డెక్కన్, హెటిరో రసాయన మందుల కంపెనీలు విడుదల చేసే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో కలవడంతో ఆ ప్రాంతంలో మత్స్య సంపద నశించిపోయి వేట సాగక మత్స్యకారులు వలసలు పోతున్నారని తెలిపారు. ఇప్పుడు శాశ్వతంగా మత్స్యకారులకు వేట లేకుండా చేస్తున్నారన్నారు. అభివృద్ధి, పరిశ్రమలు, పోర్టుల పేరుతో పేదల భూములను, సముద్ర తీరాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం ధారాదత్తం చేస్తోందని, దీంతో రాష్ట్ర ప్రయోజనాలకు, దేశ రక్షణకు తీవ్ర విఘాతం కలుగుతోందని తెలిపారు. మత్స్యకారుల కోసం డిఎల్.పురం, బోయపాడు ప్రాంతాల్లో ఫిషింగ్ జెట్టీలు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన మత్స్యకారులకు వేట నిషేధ కాలానికి సంబంధించి రెండు సంవత్సరాలకుగాను మత్స్యకార భరోసా రూ.40 వేలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇఎపిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి
- ఆర్‌జియుకెటి ఛాన్సలర్‌గా అదనపు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఇఎపిసెట్)కు ఏర్పాట్లు పూర్తయినట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె మధుమూర్తి తెలిపారు. దీంతోపాటు మిగిలిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలు కూడా యథావిధిగా జరుగుతాయని చెప్పారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ (ఆర్‌జియుకెటి) ఛాన్సలర్‌గా ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శుక్రవారం అదనపు బాధ్యతలు ఆయన స్వీకరించారు. ప్రస్తుతం అన్ని ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటించామని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనుకున్న తేదీల ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మే 19 నుంచి నిర్వహించనున్న ఇఎపిసెట్‌కు ఈ ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని పేర్కొన్నారు.

ట్రిపుల్ ఐటిల్లో నాణ్యత ప్రమాణాల పెంపు

రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటిల్లో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామని మధుమూర్తి తెలిపారు. మౌలిక వసతులపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యా ప్రమాణాలు పెంపు, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ కలిగిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మెరిట్ ప్రాతిపదికన ట్రిపుల్ ఐటిల్లో చేరుతున్నారని తెలిపారు. వారి విద్యాభివృద్ధి కోసం కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులకు మంచి ప్యాకేజీలతో కార్పొరేట్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. విదేశీ విద్యను రాష్ట్రంలో అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడతుందన్నారు. విదేశాల్లో ఉన్న విద్యార్థులు సైతం రాష్ట్రానికి వచ్చి ఉన్నత విద్యను అభ్యసించడానికి కావాల్సిన విద్యాసంస్థలు, వాటిల్లో విద్యాబోధన అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం విద్యా హబ్‌గా మారుతుందని చెప్పారు.

సోలార్‌కు భూములిస్తే వలసలు తప్పవు

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ఆందోళన



రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నంబులపూలకుంట (శ్రీసత్యసాయి)

సోలార్‌కు భూములిస్తే సాగు చేసేందుకు పొలాలు లేక భవిష్యత్తులో వలసలు తప్పవని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండలంలో చేపట్టబోతున్న సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసేందుకు రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జౌకల గ్రామంలో రైతులు, గ్రామస్తులతో కలిసి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టు పేరుతో రైతుల భూములను కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారన్నారు. వంద సంవత్సరాల లీజు పేరుతో భూములను తీసుకుని రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని చెప్పారు. లీజుకు తీసుకుంటున్న భూములకు హక్కులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, అధికారులు మారినప్పుడల్లా గ్రామాల్లో సర్వే చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పుడు భూనిర్వాసితులకు పరిహారంతో పాటు ఇంటికొక ఉద్యోగం, పశువుల మేత కోసం 500 ఎకరాల కేటాయింపు, మండల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని మోసపూరిత హామీలు గుప్పించి అరకొరగా పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని గుర్తుచేశారు. తీసుకున్న భూమికి పరిహారం అందక ఎన్‌పి.కుంట మండలానికి చెందిన మౌలాసాబ్ అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రైతులకు, గ్రామాలకు తీవ్ర నష్టాన్ని చేకూర్చే సోలార్ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని రైతులను కోరారు. సోలార్‌కు బదులు ప్రభుత్వ భూముల్లో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. సోలార్ నిర్మాణం చేపడితే భూమి కోల్పోయిన రైతులకు మరొకచోట భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలో శ్రీసత్యసాయి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు హరి, కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కుట్రలను పోరాటాలతో తిప్పికొడతాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



స్టీల్‌ప్లాంట్ కార్మికులను ఎలాగైనా తగ్గించేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను పోరాటాలతో తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1527వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, మైనారిటీలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో కార్మికవర్గంపై దాడులు తీవ్రమయ్యాయని, వారి ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌లోని కార్మికుల పరిస్థితే దీనికి నిదర్శమన్నారు. ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నా కర్మాగారాన్ని నిర్వీర్యం చేసి ప్రయివేటు శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఐక్య పోరాటాలతో వాటిని తిప్పికొడతామని స్పష్టం చేశారు.



అగ్ని ప్రమాద రహిత రాష్ట్రమే లక్ష్యం

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విజయవాడ ట్రెండ్ సెట్ మాల్‌లో అగ్నిమాపకశాఖ శుక్రవారం నిర్వహించిన మాక్‌డ్రిల్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1944 ఏప్రిల్ 14న ముంబయి ఓడ రేవులో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగిందని, అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది మృతి చెందడం, 87 మంది గాయాలుపాలయ్యారన్నారు. ఆ అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతిఏటా ఏప్రిల్ 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం రూ.250 కోట్లతో అగ్నిమాపక విభాగాన్ని ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జపాన్ నుంచి 3 అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకూ సేవలను అందించనున్నట్లు చెప్పారు. మరో 190 కొత్త వాహనాలను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, అగ్నిమాపకశాఖ సంచాలకులు మురళీ మోహన్, అడిషనల్ డైరెక్టర్లు జి శ్రీనివాసులు, టి ఉదయ్‌కుమార్, రీజినల్ ఫైర్ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.



చేనేత, హస్తకళల సలహాదారుగా సుచిత్ర ఎల్ల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత, హస్తకళల సలహాదారుగా సుచిత్ర ఎల్ల బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని ఆప్కో భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ పదవిలో ఆమె రెండేళ్లపాటు కొనసాగనున్నారు. రాష్ట్రంలో చేనేత, హస్తకళా రంగాల బలోపేతానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి రాష్ట్రంలో చేనేతల పురోగతిని సుచిత్ర ఎల్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో అధికారులు నాగేశ్వరరావు, కన్నబాబు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

'వాన్స్ గోబ్యాక్'

- 21న సామూహిక నిరసనలు, దిష్టిబొమ్మ దహనం
- ఆలిండియా కిసాన్ సభ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ దేశ పర్యటనను వ్యతిరేకిస్తూ ఈ నెల 21న నిరసనలకు ఆలిండియా కిసాన్ సభ పిలుపునిచ్చింది. గ్రామాల్లో 'వాన్స్ గోబ్యాక్- భారతదేశం అమ్మకానికి లేదు' అనే నినాదంతో ఆ రోజు జిల్లా ప్రధాన కార్యాలయాలు, గ్రామాల్లో సామూహిక ప్రదర్శనలు, దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు నిర్వహించాలని ఆలిండియా కిసాన్ సభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. దేశ ప్రధాన మంత్రి.. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆదేశాలకు లొంగిపోయారని విమర్శించారు. వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సుంకం, నాన్-టారిఫ్ అడ్డంకులను తగ్గించే ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు.

ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ పదవిలో ఉన్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ న్యాయ వ్యవస్థపైనే వ్యాఖ్యలతో దాడి చేయడం దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం ఎమర్జెన్సీ రాకముందున్న ప్రమాదకరమైన, విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజలో కలిసి శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గవర్నర్లు అందరూ ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లేనని, దీంతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు తీసుకొచ్చిన బిల్లులను ఆమోదించకుండా తొక్కిపట్టి, ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్నారని విమర్శించారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి స్పందించిన తీరు సిగ్గుచేటని, ఇది సుప్రీంకోర్టుపై దాడి చేయడమేనన్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇచ్చి దేశంలో చిచ్చు పెట్టారన్నారు. టిటిడి కేంద్రంగా ఆవుల మరణాల పేరుతో పక్కా కామెడీ రాజకీయాలు నడుస్తున్నాయని అన్నారు. రాజధాని విషయంలో సిఎం చంద్రబాబు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. రాజధాని నిర్మాణానికి తెచ్చిన అప్పులను రాష్ట్రం చెల్లిస్తుందా? లేక కేంద్రం చెల్లిస్తుందా? అనేది స్పష్టం చేయాలని కోరారు. రెండవ విడతలో మరో 43 వేల ఎకరాలకుపైగా భూములు సమీకరిస్తామని చెప్పడాన్ని తప్పుబట్టారు. అత్యధిక వలసలు ఉండే కర్నూలు జిల్లాలో కనీసం ఒక్క ప్రాజెక్టుకూ నిధులివ్వకుండా, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రకటించడం తగదన్నారు. ఈ సారైనా ప్రధాని మోడీ రాజధాని నిర్మాణానికి సిమెంట్ తెస్తారా లేక మట్టి, నీళ్లతో సరిపెడతారా? అని ఎద్దేవా చేశారు.

వక్ఫ్ చట్టం రద్దయ్యే వరకు పోరాటం

- జాతీయ జెండాలు, నల్ల జెండాలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముస్లిముల ఆందోళన
- సిపిఎం, సిపిఐ, వైసిపి మద్దతు

ప్రజాశక్తి-యంత్రాంగం

వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ముస్లిములు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు, నల్ల జెండాలు, ప్లకార్డులు పట్టుకొని వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని నినదించారు. కొన్నిచోట్ల వక్ఫ్‌పై ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను ప్రదర్శిస్తూ నిరసనలు తెలిపారు. రోడ్డుపై కూర్చొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిముల హక్కులను కాలరాస్తున్న వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యే వరకు కేంద్రంతో పోరాడుదామని అన్నారు. వారికి సిపిఎం, సిపిఐ, వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో జాతీయ జెండాతో భారీ ప్రదర్శన చేశారు. జామీయ మసీదు కమిటీ ఆధ్వర్యంలో మసీదు ముతవల్లీలు, మైనార్టీ నాయకులు, వేలాది మంది ముస్లిములు భారీ ర్యాలీ నిర్వహించారు. అల్ హి లాల్ ఈద్గ మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ సద్భవన్ సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా సద్భవన్ సర్కిల్ వరకు కొనసాగింది. ర్యాలీలో వంద అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ 'న్యాయాన్ని నిలబెడదాం, అన్ని వర్గాల గౌరవాన్ని కాపాడుకుందాం, భారతదేశం లౌకిక ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం' అంటూ నినాదాలు చేశారు. రోడ్డుపై కూర్చొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బత్తలపల్లి, ధర్మవరంతో పాటు అనంతపురం జిల్లా నార్పలలో ముస్లిములు నిరసన ర్యాలీలు చేశారు. విశాఖ నగరంలోని గాజువాకలో ముస్లిములు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని అన్ని మసీదుల పరిధిలోని వారూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిసి రోడ్డులోని మసీదు వద్ద ప్రారంభమైన ర్యాలీ కణితి కాయగూరల మార్కెట్ మీదుగా పలు జంక్షన్లలో సాగుతూ కొత్త గాజువాక జంక్షన్ వద్ద



విశాఖలోని గాజువాకలో వక్ఫ్‌పై ప్రజాశక్తి ముద్రించిన ప్రత్యేక సంచికను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిములు, వివిధ పార్టీల నేతలు

ముగిసింది. సుమారు నాలుగు గంటలపాటు ఏకధాటిగా సాగిన ఈ ర్యాలీకి విశేష మద్దతు లభించింది. 'రాజ్యాంగం ముద్దురా.. రాచరికం వద్దురా, జిందాబాద్ జిందాబాద్ రాజ్యాంగం జిందాబాద్, నీది కాదు నీది కాదు భారతదేశం మన అందరిదీ' అన్న నినాదాలు హోరెత్తాయి. సిపిఎం, వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. వక్ఫ్‌పై ప్రజాశక్తి ముద్రించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. గుంటూరు జిల్లా తెనాలిలో ముస్లిములు నల్ల జెండాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక వాహబ్ చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ బోస్ రోడ్డు, గాంధీ చౌక్ మీదుగా శివాజీ చౌక్ కూడలి వరకు సాగింది. వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ప్రజాశక్తి దినపత్రిక ప్రచురించిన ప్రత్యేక సంచికను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా అమరావతిలో ముస్లిం జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మసీదు సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో ముస్లిములు భారీ ర్యాలీ చేశారు. స్థానిక మసీదు సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ చినగాంధీ, పెద్ద గాంధీ సెంటర్, శ్రీనివాస సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం తహశీల్దార్ బివి.సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ర్యాలీకి సిపిఎం, సిపిఐ నేతలు సంఘీభావం ప్రకటించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని మాడ వీధుల్లో భారత రాజ్యాంగ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు నిరసన తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. వక్ఫ్ చట్టంలో చేసిన సవరణలను ఉపసంహరించుకునే వరకు కేంద్రంతో పోరాడుదామని తేల్చి చెప్పారు. వామపక్ష జెఎసి నాయకులు మద్దతు తెలిపారు. కర్నూలు నగరంలో మండి బజార్ నుంచి కెవిఆర్ గార్డెన్ వరకూ సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కౌతాళంలో ఆవాజ్, వామపక్షాలు, ప్రజా సంఘాలు నిరసన ర్యాలీ చేపట్టారు. ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు సుబాన్ పాల్గొని మాట్లాడారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం

- తెలుగు విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-గుంటూరు


వంగవోలు దీప్తి

అమెరికాలోని టెక్సాస్‌లో తెలుగు విద్యార్థిని హిట్ అండ్ రన్ కేసు విషాదాంతంగా ముగిసింది. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వంగవోలు దీప్తి (23) కన్నుమూశారు. ఈ ఘటనలో ఆమె స్నేహితురాలు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని అక్కడి అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు. వారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు రాజేంద్రనగర్ రెండో లైనుకు చెందిన వంగవోలు దీప్తి టెక్సాస్లోని డెంటన్ సిటీలో యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్‌లో ఎంఎస్ చేసేందుకు వెళ్లారు. మరో నెల రోజుల్లో కోర్సు పూర్తి కావాల్సి ఉంది. ఈ నెల 12న స్నేహితురాలైన గుంటూరు జిల్లా మేడికొండూరుకు చెందిన స్నిగ్ధతో కలిసి రోడ్డుపై నడచి వెళ్తుండగా వేగంగా ప్రయాణిస్తున్న కారు వారిని ఢీకొట్టింది. దీంతో దీప్తి తలకు తీవ్ర గాయమైంది. స్నిగ్ధకు కూడా గాయాలయ్యాయి. దీప్తి స్నేహితురాళ్ల ప్రమాద విషయాన్ని ఆమె తండ్రి హనుమంతరావుకు తెలిపారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఆమెకు చికిత్స చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ నెల 15న దీప్తి చికిత్స పొందుతూ కన్నుమూశారు. సోమవారం ఆమె మృతదేహం హైదరాబాద్‌కు చేరే అవకాశం ఉంది. మరో బాధితురాలు స్నిగ్ధ ప్రస్తుతం అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని సమాచారం.

రైతులను పట్టించుకోని వైసిపి

- 9 నెలల్లో రూ.40 కోట్లతో గ్రావెల్ రహదారులు : మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి - యలమంచిలి (అనకాపల్లి జిల్లా)

జగన్ ఐదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోలేదని, ఒక్క రూపాయి పని కూడా జరగలేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రైతులకు మేలు జరిగే పనులకే ప్రాధాన్యతను ఇస్తోందని, ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే పంట కాలవలు, డ్రెయిన్ల వెంబడి రూ.40 కోట్లతో గ్రావెల్ రహదారి నిర్మాణాలు పెద్దఎత్తున చేపట్టామని చెప్పారు. యలమంచిలి మండలం నేరేడుమల్లిలో రూ.2.62 కోట్లతో చేపట్టనున్న పంట కాలవల వెంబడి గ్రావెల్ రహదారి నిర్మాణాలకు శుక్రవారం టిడిపి కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.18.95 లక్షలతో నేరేడుమిల్లి గ్రామం రావిపాడు రోడ్డులో ఫీల్డ్ బోదెపై గ్రావెల్ రహదారి, రూ.34.90 లక్షలతో రావిపాడు బ్రిడ్జి సెంటర్‌లో చించినాడ ఛానల్‌పై గ్రావెల్ రహదారి, రూ.55.40 లక్షలతో రావిపాడు, వద్దిపర్రులో నక్కల మేజర్ డ్రెయిన్ వంతెన వద్ద గ్రావెల్ రహదారి తదితర అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నేతలు రామభద్రరాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని, వాసురాజు, జివిఎస్ఎన్ రాజు, అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ- టాటా న్యూ కార్డ్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : దిగ్గజ సంస్థలు ఎస్‌బిఐ కార్డ్, టాటా డిజిటల్ భాగస్వామ్యంలో కొత్త టాటా న్యూ ఎస్‌బిఐ కార్డ్‌ను ఆవిష్కరించాయి. టాటా ఇన్ఫినిటీ ఎస్‌బిఐ కార్డుపై జరిపే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కొనుగోళ్లపై వినియోగదారులకు గరిష్టంగా 10 శాతం రివార్డ్ పాయింట్స్ లభిస్తాయని ఇరు సంస్థలు పేర్కొన్నాయి. అదే విధంగా టాటా న్యూ ప్లస్ ఎస్‌బిఐ కార్డుపై గరిష్ఠంగా 7 శాతం చొప్పున రివార్డులు పొందవచ్చని తెలిపాయి. రూపే వేరియంట్‌పై యుపిఐ ద్వారా చేసే రోజువారీ పేమెంట్లకు కూడా ఈ కార్డులపై 1.5 శాతం వరకు రివార్డులు లభిస్తాయని వెల్లడించాయి. టాటా న్యూ ఇన్ఫినిటీ కార్డుకు జాయినింగ్ ఫీజు రూ.1499, ప్లస్ కార్డుకు రూ.499 ఛార్జ్ చేస్తున్నాయి. అధిక వ్యయాలు చేసే వారికి వార్షిక ఫీజులను మినహాయిస్తోంది.

టిటిడి ఇఒ బంగ్లాలో నాగుపాము

ప్రజాశక్తి తిరుపతి సిటీ

టిటిడి ఇఒ శ్యామలరావు బంగ్లాలో శుక్రవారం నాగుపాము కనిపించింది. ఐదు అడుగుల పొడవున్న నాగుపామును పట్టుకునేందుకు టిటిడి రిటైర్డ్ ఉద్యోగి భాస్కర్ నాయుడుకు సమాచారం అందించారు. ఆయన చాకచక్యంగా పామును పట్టుకుని గోనెసంచిలో వేస్తుండగా భాస్కర్‌నాయుడును కాటేసింది. అనంతరం పామును అవాచారి కోనలో వదిలిపెట్టారు. భాస్కర్‌నాయుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు మృతి, ఒకరికి గాయాలు
- అందరూ శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం వాసులు

ప్రజాశక్తి-హిందూపురం



ప్రమాదంలో నుజ్జునుజ్జైన బొలేరో వాహనం

కర్ణాటక రాష్ట్రంలో శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం పరిగి మండలానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం కొటిపి పంచాయతీ కెంచనపల్లి గ్రామానికి చెందిన నాగరాజు (35), సోము (32), పరిగి మండలం శాసనకోట, ధనాపురం గ్రామాలకు చెందిన మురళి (28), నాగభూషణ్ (30) కర్ణాటక ప్రాంతంలో గొర్రెలను కొనుగోలు చేసి స్థానికంగా విక్రయించే వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా షహర్‌పూర్ పట్టణంలో జరిగే గొర్రెల సంతకు బొలేరో వాహనంలో బయల్దేరారు. రాయచూర్ జిల్లా దేవదుర్గ తాలూకా గద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అమలాపురం వద్దకు వెళ్లగానే వారి వాహనం డివైడర్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో నాగరాజు, సోము, మురళి, నాగభూషణ్ అక్కడికక్కడే మరణించారు. బొలేరో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రున్ని సమీపంలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిపై ఎస్‌వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. గోశాలలో 191 ఆవులు ఏడాది కాలంలో చనిపోయాయంటూ గోశాల అధికారులు స్పష్టం చేశారని కరుణాకర్ రెడ్డి ఇటీవల మాట్లాడిన విషయం విదితమే. మరో పక్క గోవులు మృతి చెందలేదంటూ టిటిడి పాలకమండలి ప్రకటన చేసింది. ఎస్‌వి గోశాలపై కరుణాకర్‌రెడ్డి అసత్యపు ప్రచారం చేశారంటూ టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్రైమ్ నెంబర్ 62/20 25 బిఎన్ఎస్ యాక్ట్ 353(1), 299, 74 ఆఫ్ ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద భూమనపై కేసు నమోదు చేశారు.


శ్రీవారి సేవలో అసెంబ్లీ అంచనాల కమిటీ

టిటిడి సేవలు సంతృప్తికరం

- అసెంబ్లీ అంచనాల కమిటీ

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. భక్తులకు టిటిడి అందిస్తున్న సేవల వివరాలను అంచనాల కమిటీ అడిగి తెలుసుకుంది. టిటిడి అందిస్తున్న సేవలపై కమిటీ చైర్మన్ జోగేశ్వరరావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అంచనాల కమిటీ సభ్యులు పయ్యావుల కేశవ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గిరిజనులు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

- ఖాళీ బిందెలతో గిరిజనుల నిరసన

ప్రజాశక్తి - కొత్తకోట (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు శివారు అజయపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ గిరిజనులు ఖాళీ బిందెలతో శుక్రవారం వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు పాంగి చంద్రయ్య మాట్లాడుతూ గ్రామంలో సుమారు 170 మంది నివసిస్తున్నారని, 2019-20లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8.40 లక్షలతో వాటర్ స్కీం ఏర్పాటు చేశారని తెలిపారు. దానికి 15 రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని అన్నారు. ఈ నెల 15న సమస్యపై ఆదివాసీ మహిళలు వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన తెలిపినా పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదన్నారు. దీంతో గ్రామస్తులు ఎర్రకొండ దగ్గరలో ఉన్నటువంటి గెడ్డ ఊట నీరు సేకరించి తాగడంతో అనారోగ్యం బారిన పడుతున్నారరి తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బర్లీ పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

- రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - పర్చూరు (బాపట్ల)


బర్లీ పొగాకును పరిశీలిస్తున్న నాయకులు

బర్లీ పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా పర్చూరు మండల పరిధిలోని పర్చూరు, చిననందిపాడు, అడుసుమల్లి ఎస్‌సి కాలనీలో కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి శంకరయ్యతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఎకరానికి రూ.1.50 లక్షలు చొప్పున పెట్టుబడి పెట్టామని, కనీస ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదని అడుసుమల్లి ఎస్‌సి కాలనీకి చెందిన రైతులు నాయకుల వద్ద వాపోయారు. ఈ సందర్భంగా వి.కృష్ణయ్య మాట్లాడుతూ.. బర్లీ పొగాకు సాగు చేయండి కొనుగోలు చేస్తామని చెప్పిన కంపెనీలు కొనుగోలు చేయకుండా ముఖం చాటేశాయని విమర్శించారు. 'బర్లీ'ని పొగాకు బోర్డు పరిధిలోకి తీసుకురావాలని, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ.. రైతులందరూ ఐక్యంగా రోడ్డెక్కితేగానీ సమస్య పరిష్కారం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, మత్తే డేవిడ్, షేక్ రహీం, రైతులు జూపూడి రోశయ్య, బి.చినదాసు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా తీరంలో ఆర్‌ఎస్ బ్రదర్స్ షోరూం ప్రారంభం


ప్రజాశక్తి - విజయవాడ

ప్రముఖ వస్త్రాభరణాల రిటైల్ చెయిన్ ఆర్‌ఎస్ బ్రదర్స్ తాజాగా కృష్ణా తీరంలో తన నూతన షోరూంను ఏర్పాటు చేసింది. విజయవాడలోని ఈ రెండో అవుట్‌లెట్‌ను గురువారం ప్రముఖ నటీ కీర్తి సురేష్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపి కేశినేని చిన్ని, ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వర రావు, కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలాస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అన్ని రకాల వేడుకలకు అనువైన షాపింగ్ కోసం ఈ షోరూమ్‌ను సందర్శించాలని కీర్తి సురేష్ పేర్కొన్నారు. ఇక్కడ రూ.150 ప్రారంభ ధరతో వస్త్రాలు లభిస్తాయని ఆర్‌ఎస్‌బి రిటైల్ ఇండియా డైరెక్టర్ పి వేంకటేశ్వర్లు, ఎస్ రాజమౌళి, టి ప్రసాదరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ బ్రాండ్ వేగంగా విస్తరిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

త్వరలోనే చైనాతో మంచి డీల్

- యుఎస్ ఫెడ్ ఛైర్మన్‌పై వేటు వేస్తాం
- ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్ : అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై డొనాల్ట్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనాతోనూ సానుకూల చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ట్రంప్ టారిఫ్ విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జెరోమ్ పావెల్‌ను పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నప్పటికీ తాను అనుకున్న విధంగా యుఎస్ ఫెడ్ వేగంగా రేట్లను తగ్గించడం లేదని గురువారం పేర్కొన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఎప్పుడో రేట్లు తగ్గించిందన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోత చేపట్టాలన్నారు. 2026 చివరి వరకు పావెల్ పదవీ కాలం ఉంది. ఆయనను 2017లో ట్రంప్ నియమించారు. తర్వాత 2022లో పావెల్ పదవీకాలాన్ని బైడెన్ నాలుగేళ్ల పాటు పొడగించారు.



ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని జోరోమ్ పావెల్ ఇంతక్రితం రోజు అన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరికాకు తీవ్ర ముప్పేనని అన్నారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని పావెల్ అన్నారు. పావెల్ వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ట్రంప్ పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేయడం గమనార్హం.

తలొగ్గుతోన్న ట్రంప్

అమెరికా, చైనా మధ్య తీవ్ర వాణిజ్య యుద్ధం నడుస్తోన్న వేళ ట్రంప్ తన నిర్ణయాలపై క్రమంగా తలొగ్గుతున్నారని స్పష్టమవుతోంది. ఇప్పటికే ప్రపంచ దేశాలపై వేసిన అధిక సుంకాలను తాత్కాలికంగా 90 రోజుల పాటు నిలిపివేయగా.. చైనాపై మాత్రం తన దాడిని కొనసాగించారు. తాజాగా చైనా అంశంలోనూ నెమ్మదిస్తోన్నట్లు సంకేతాలు ఇచ్చారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం చర్చలు జరుపుతున్నామన్నారు. త్వరలో మంచి ఒప్పందం చేసుకోబోతున్నామని వెల్లడించారు. ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా మెలోనితో సమావేశం సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా వస్తువులపై టారిఫ్‌లను 245 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. చైనా కూడా అంతే ధీటుగా యుఎస్‌పై సుంకాలు పెంచింది. ట్రంప్ చర్యలపై స్వయంగా ఆ సొంత దేశం పౌరుల నుంచే నిరసనలు వ్యక్తం కావడం, మాంద్యం ముదురొచ్చనే అంచనాల్లో ట్రంప్ వెనక్కి తగ్గుతున్నారని తెలుస్తోంది. సుంకాల సమస్యను పరిష్కరించాలనుకుంటే గౌరవం, పరస్పర ప్రయోజనాల ఆధారంగా చర్చలు జరపాలని చైనా డిమాండ్ చేస్తోంది. అదే విధంగా అమెరికా కేబినెట్ సభ్యులు చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను నిలిపివేయాలని స్పష్టం చేసింది. వాణిజ్య విషయాలపై యుఎస్ స్థిరమైన వైఖరిని అవలంబించాలని.. పలు అమెరికా ఆంక్షలు, తైవాన్‌పై అమెరికా విధానం గురించి తమ ఆందోళనలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేస్తోంది. ట్రంప్ నుండి స్పష్టమైన మద్దతు పొందిన ఒక ముఖ్యమైన చర్చల ప్రతినిధిని నియమించాలని చైనా కోరింది. ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇద్దరూ అధికారికంగా సంతకం చేయగల ఒప్పందాన్ని రూపొందించ గల సమర్థ వ్యక్తి అయి ఉండాలని సూచించింది.

భారత వృద్ధి అంచనాలకు ఫిచ్ కోత

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు అంచనాలకు ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జిడిపి 6.4 శాతానికి పరిమితం కావొచ్చని అంచనా వేసింది. ఇంతక్రితం అంచనాలతో పోల్చితే ఇది 10 బేసిస్ పాయింట్లు తక్కువ. గడిచిన 2024-25లో జిడిపి 6.2 శాతంగా చోటు చేసుకోవచ్చని తెలిపింది. ఇంతకుముందు ఇది 6.3 శాతంగా ఉంది. 2025-26లో దేశ జిడిపి 6.7 శాతానికి చేరకపోవచ్చని.. 6.5 శాతానికే పరిమితం కావొచ్చని ఇటీవల రిజర్వ్ బ్యాంక్ కూడా తన అంచనాలను తగ్గించుకుంది. ఈ ఏడాదికి ప్రపంచ జిడిపి ఏకంగా 0.4 శాతానికి పడిపోవచ్చని ఫిచ్ అంచనా వేసింది.

మూడు బ్యాంక్‌లకు ఆర్‌బిఐ జరిమానా


న్యూఢిల్లీ : వినియోగదారులకు అందించే సేవల్లో లోపాలు, నిబంధనలను ఉల్లంఘించిన మూడు బ్యాంక్‌లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపించింది. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకులకు జరిమానా విధించింది. రుణ విధానానికి సంబంధించిన మార్గదర్శకాలను పాటించకపోవడం, ఇతర చట్టబద్ధమైన పరిమితులకు సంబంధించిన ఉల్లంఘనలకు పాల్పడిన కొటాక్ మహీంద్రా బ్యాంక్‌కు రూ.61.4 లక్షల జరిమానా వేసింది. కెవైసి నిబంధనలను పాటించని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు రూ.38.6 లక్షలు, కస్టమర్ సర్వీస్ నిబంధనలను పాటించడంలో విఫలమైన పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.29.6 లక్షల చొప్పున జరిమానా విధించింది.



ఇండియన్ ఆయిల్‌కు స్కోచ్ గోల్డ్ అవార్డు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగ చమురు కంపెనీ ఇండియన్ ఆయిల్‌కు ప్రముఖ ఎక్స్‌ట్రాపవర్ ఫ్లీట్ కార్డ్ లాయల్టీ ప్రోగ్రామ్‌కు బిజినెస్ ప్రాసెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో స్కోచ్ గోల్డ్ అవార్డు 2025 లభించింది. ఈ పురస్కారాన్ని వందో స్కోచ్ సమ్మిట్‌లో స్కోచ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీర్ కోచర్ ఇండియన్ ఆయిల్ బృందానికి అందజేశారు. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో వినియోగదారులకు అనుకూలమైన డిజిటల్ పరిష్కారాలు అందించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ ప్రశంస దక్కిందని ఇండియన్ ఆయిల్ సంస్థ పేర్కొంది.

పసిడి దిగుమతులు 192 శాతం పెరుగుదల



న్యూఢిల్లీ : బంగారం ధర ఆకాశాన్ని అంటుతోన్న వేళ.. అదే స్థాయిలో దిగుమతులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో పసిడి దిగుమతులు ఏకంగా 191 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.40వేల కోట్లు)కు చేరాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు తెలిపాయి. అంతకుముందు ఫిబ్రవరి నెలతో పోలిస్తే దాదాపు రెండు రెట్లు పెరగడం విశేషం. గడిచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో దిగుమతులు 27.27 శాతం పెరిగి సుమారు 58 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి అయ్యింది. 2023-24లో ఈ మొత్తం 45.54 బిలియన్ డాలర్లుగా ఉంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల విలువ పెరుగుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. గురువారం హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.270 పెరిగి రూ.97,580గా, 22 క్యారెట్లపై రూ.200 పెరిగి రూ.89.450గా పలికింది. కిలో వెండి ధర రూ.1,10,000గా నమోదయ్యింది. భారత్ దిగుమతి చేసుకుంటున్న మొత్తం బంగారంలో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచే వస్తోంది.

రెన్యువబుల్ ఎనర్జీకి ప్రోత్సాహం

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం అందిస్తామని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని ఘని, గ్రీన్ కో ప్రాజెక్టులను ఏరియల్ సర్వే ద్వారా, ప్రత్యక్షంగా ఆయన పరిశీలించారు. అప్పర్ ఇన్‌టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి పైపుల ద్వారా నీటిని టర్బైన్ వరకూ సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... ఒకసారి వాడిన నీటితో మళ్లీ విద్యుత్ ఉత్పత్తి చేయడం చాలా మంచి విధానం అన్నారు. ఈ విధమైన ఆలోచనలు మరియు యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కేవలం సోలార్ విద్యుత్ కాకుండా గాలి, నీటి విద్యుత్తు అభివృద్ధి చెందాలన్నారు. హైడ్రోజన్ పవర్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై గ్రీన్ కో పనిచేస్తోందని, దేశంలోని 20 రాష్ట్రాలలో వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, చిక్బల్లాపూర్ ఎంపి జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పశుబల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్‌వికెపి కళాశాల మైదానంలో ఆలిండియా స్థాయిలో ఒంగోలు జాతి వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. మూడ్రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలు రైతుల సంతోషం కోసమేనన్నారు. రైతులకు ఇలాంటి క్రీడలంటే ఎంతో ఇష్టమన్నారు. తొలి రోజు పోటీల్లో ఆరు పండ్ల విభాగం ఎడ్లకు పోటీలు నిర్వహించారు.


సంపాదకీయం

పందేరం!

రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధాన అమలుకు ఇది తాజా తార్కాణం. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న విశ్రాంత ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ మాట ప్రత్యక్షర సత్యం. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు జాగా కూడా పేదలకు ఇవ్వరు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పంపుతారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 మంది లబ్ధిదార్లు (కంపెనీలకు) కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) కుండ బద్దలుకొట్టింది. రాష్ట్ర శాసన సభకు 2012 మార్చి 30న అందజేసిన నివేదిక నిగ్గు తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. వామపక్షాలు మినహా దాదాపు అన్ని పార్టీలూ ఈ పంకిలంలోనివే!

రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు- అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 (రెవెన్యూ) ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లు తేటతెల్లమవుతుంది. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. ప్రయివేటు కంపెనీలు ఉద్యోగాల కల్పనలో రిజర్వేషన్లు అమలు చేయవు. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. కారుచౌకగా భూములు, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించడం విజ్ఞతగా ఉంటుంది.

మహనీయుల మాట



నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలనుకుంటే.. ముందు సూర్యుడిలా మండటానికి సిద్ధపడాలి.

- ఎ.పి.జె. అబ్దుల్ కలామ్,
భారత పూర్వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త.

సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు

వ్యాఖ్య

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది.

1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది.

తొక్కిపట్టిన గవర్నర్

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి.



ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది.

ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది.

పరిశీలన తంతుకూ పగ్గాలు

రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది.

కేరళ పోరాటం

ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది.

కేంద్రం బాధ్యత

కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు.

కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే.

(ఏప్రిల్ 16 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

అభిప్రాయం

దురలవాట్లతో కాలేయ అనారోగ్యం

కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీక రించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారు చేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయటం లాంటి 500 పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస పరిజ్ఞానం మనకు వుండాలి. లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలచి జీవనశైలిని మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయసుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరం.

శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" పాటిస్తున్నాం. ఈ ఏడాది ఇతివృత్తంగా "ఆహారమే ఔషధం" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి.

ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారక జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు. దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాలు కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరి చర్మం/కళ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి.

మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితమౌతుంది. ఆరోగ్యం సమకూరుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
సెల్: 9949700037

ఒకే నిష్పత్తిలో ఉపాధ్యాయులను ఇవ్వాలి

ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు, మిగిలిన ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు టీచర్ పీపుల్ నిష్పత్తిలో తేడాలుండకూడదు. అన్ని రకాల స్కూళ్లలోనూ ప్రాథమిక తరగతులు బోధించే ఎస్జీటీ పోస్టులను కేటాయించడంలో వ్యత్యాసాలు వుండకూడదు. ఈ విధానాన్ని అనుసరించడం వల్ల ఫౌండేషన్ స్కూళ్లు, బేసిక్ ప్రైమరీ స్కూళ్లు పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక తరగతులున్న అన్ని స్కూళ్ల నందు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఒకే విధంగా ఉండేలా చూడాలి. బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో 20 మంది వరకు ఒక ఎస్జీటీ, 21 నుంచి 60 వరకు 2 ఎస్జీటీలు, 60 నుంచి 90 వరకు 3 ఎస్జీటీలు ప్రభుత్వం కేటాయిస్తున్నది. అదేవిధంగా ఫౌండేషన్ స్కూళ్లలో 30 మంది వరకు 1 ఎస్జీటీ కేటాయిస్తున్నది. ఉన్నత పాఠశాలల్లో ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసే క్రమంలో అది మోడల్ ప్రైమరీ స్కూల్ అయితే ఐదు మంది టీచర్లను ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ అలా కానపుడు 1 నుంచి 10 మంది వరకు ఇద్దరు టీచర్లను, 11 నుంచి 30 మంది వరకు ముగ్గురు టీచర్లను, 31 నుంచి 40 వరకు నలుగురిని 45 పైబడితే మోడల్ స్కూల్ గా పరిగణించి 5 మందిని ఇచ్చే ప్రతిపాదన ఉన్నది. ఇదే ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి విధానాన్ని బేసిక్ ప్రైమరీ స్కూల్, ఫౌండేషన్ స్కూళ్లకు కూడా వర్తింపజేయాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా.

రాజకీయ లక్ష్యంతోనే నాగపూర్ పర్యటన

విశ్లేషణ



రామ్ పునియానీ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగపూర్ లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కె.బి.హెడ్గేవార్, ఆరెస్సెస్ రెండవ సర్సంగ్ చాలక్ మాధవ్ సదాశివ్ గోల్వాల్కర్‌లకు నివాళులు అర్పించడం అందరిలోనూ చాలా ఆసక్తిని రేకెత్తించింది. బాగా ప్రచారమైన ప్రధానమంత్రి నాగ్‌పూర్ పర్యటనను, ఆరెస్సెస్‌లో తన ప్రతిష్టను బలోపేతం చేసుకునేందుకు ఏర్పాటు చేయబడిన కార్యక్రమంగా చాలా మంది వ్యాఖ్యానించారు. ఈ సెప్టెంబర్ నాటికి మోడీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటారనీ, భారతీయ జనతా పార్టీ నిబంధనల ప్రకారం ఆయన పదవీ విరమణ చేస్తారని మరొక అంచనా కూడా ఉంది.

తండ్రీకొడుకుల (ఆరెస్సెస్, బిజెపి) మధ్య సంబంధాలు దెబ్బతిన్నట్టు కనిపించడానికి ఇంకొన్ని కారణాలు ఉన్నాయి. 2024 సాధారణ ఎన్నికల సమయంలో బిజెపికి ఇప్పుడు స్వంతంగా గెలవగలిగే సామర్థ్యం ఉందనీ, తమకు ఆరెస్సెస్ మద్దతు అవసరం లేదనీ, గతంలో బిజెపికి తక్కువ బలం ఉన్న కారణంగా ఎన్నికల్లో ఆరెస్సెస్ మద్దతు అవసరం ఉండేదని బిజెపి అధ్యక్షుడు జె.పి.నడ్డా వ్యాఖ్యానించాడు. తాను జీవ సంబంధ వ్యక్తిని కాననీ, ఈ భూమి మీద పని చేయడానికి దేవుడు తనను నేరుగా పంపాడని మోడీ చేసిన ప్రకటన రెండవ కారణం. ఈ ప్రకటనను ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్, మోడీలో 'పెరిగిన అహంకారానికి' సంకేతంగా భావించారు. కొందరు, తాము ఉన్నతులం (దేవుళ్ళు) అని విశ్వసించడం మొదలుపెట్టి, తరువాత తమను తాము దేవుళ్ళుగా ప్రకటించుకుంటారని భగవత్ అన్నారు.

లోకసభ ఎన్నికల్లో బిజెపి కి బలం తగ్గింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆరెస్సెస్ పూర్తి సామర్థ్యంతో పాల్గొనలేదనే అభిప్రాయం ఒకటి ఉంది. వెంటనే అది మహారాష్ట్ర, హర్యానా శాసనసభల ఎన్నికల్లోకి దూకింది. ఆరెస్సెస్ కు సంబంధించినంత వరకు, ఖలిస్తాన్ ఉద్యమాన్ని భారతీయ ఐక్యతకు ముప్పుగా భావించిన సందర్భంలో, 1984 ఎన్నికలు మినహాయిస్తే, ఆరెస్సెస్ ఎప్పుడూ బిజెపి కి అండగా నిలిచి, ఎన్నికల్లో దాని ఎదుగుదలకు ఉపయోగపడింది.

దీనికి ప్రధానంగా ప్రణాళికలు రచించేది ఆరెస్సెస్. రాష్ట్రీయ ప్రతినిధి సభ (జాతీయ ప్రతినిధుల కమిటీ) సమన్వయంతో అనుబంధ సంస్థలు వాటి స్వంత ఎజెండాల్ని అనుసరిస్తున్నప్పటికీ, సమాజంలోని వివిధ వర్గాల్లో గత విలువలను (మనుస్మృతిని) కీర్తించడానికి ఆరెస్సెస్ భావజాలాన్ని కూడా వ్యాప్తి చేస్తాయి. ముస్లింలు, క్రైస్తవులు విదేశీ మూలాలకు చెందిన మతాల వారు కావడంతో ఆరెస్సెస్ అనుబంధ సంస్థలు వారికి వ్యతిరేకంగా ద్వేష భావాల్ని కూడా వ్యాప్తి చేస్తాయి. అదే సమయంలో, ఎన్నికల్లో బిజెపి విజయానికి ఆ సంస్థలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాయి.



గడిచిన దశాబ్ద కాలంలో బిజెపి ప్రభుత్వం...ఆరెస్సెస్ హిందూ జాతీయ ఎజెండాలో భాగమైన రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, ఎన్ఆర్‌సి లను అమలు పరిచింది. ఇటీవలే లోక్‌సభ వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. లోతుగా చూస్తే ఆరెస్సెస్, బిజెపికి మధ్య ఎలాంటి విభేదాలు లేవు. హిందూ రాజ్య స్థాపన అనే వారి ఐక్య లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన వ్యూహంలో కొన్ని విభేదాలు ఉండవచ్చు.

హిందూ మహాసభకు చెందిన శ్యాంప్రసాద్ ముఖర్జీ సహాయ సహకారాలతో భారతీయ జనసంఘ్ (బిజెఎస్) ఏర్పడింది. ముఖర్జీ మరణం తరువాత ఆరెస్సెస్ నెమ్మదిగా బిజెఎస్ ను తన స్వాధీనంలోకి తెచ్చుకోవడంతో ఆరెస్సెస్ పూర్తి స్థాయిలో ఒక రాజకీయ సంస్థను ఏర్పాటు చేసుకుంది. ఆరెస్సెస్, బిజెపి, ఆరెస్సెస్ ఇతర సంతతి మధ్య పని విభజన చాలా స్పష్టంగా ఉంది. 1980లో విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పి) రామ మందిర ఉద్యమాన్ని ప్రారంభించి, ఆ తర్వాత బిజెపి దానిని చేపట్టి, జాతీయ రాజకీయ ఎజెండాగా మార్చి దాని నుండి రాజకీయంగా లబ్ధి పొందిన తీరును ఒక మంచి ఉదాహరణగా చెప్పవచ్చు. తన గురించి తాను ప్రచారం చేసుకునేందుకు, మతపరంగా మైనార్టీలు, సమాజంలోని బలహీన వర్గాలు ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మహిళలకు వ్యతిరేకంగా అపోహలు సృష్టించడానికి ఆరెస్సెస్ అనేక అంశాలను లేవనెత్తుతుంది. దాని శాఖలు, ఇతర సామాజిక కార్యక్రమాల ద్వారానే సమాజంలో అది బలంగా తయారైంది.

భారతీయ సమాజం భూస్వామ్య సమాజం నుండి వలసవాద వ్యవస్థకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజకీయంగా మార్పు చెందినప్పటికీ, ఆరెస్సెస్ తన శాఖల ద్వారా రాజ్యాలు, భూస్వామ్య సామాజిక కాలాల నాటి కుల, లింగ శ్రేణీగత వ్యవస్థల సూత్రాలను చాలా తెలివిగా ప్రచారం చేసింది. దీనికి ఏకలవ్య విద్యాలయాలు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్, సేవా భారతి, రాష్ట్ర సేవికా సమితి లాంటివి అనేకం తోడ్పడ్డాయి. పౌర సమాజం, సామాజిక రాజకీయ నిర్మాణంలోకి ఆరెస్సెస్ చొరబాటు నిరంతర ప్రక్రియ అయినప్పటికీ రాష్ట్రాల్లో, కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడంతో ఇది మరింత పెరిగింది.

ఇప్పుడు శాఖలకు తోడు, మహిళలు, పిల్లలు, వృద్ధులను తమ భావజాల చట్రంలో ఉంచేందుకు కమ్యూనిటీ గ్రూపుల కోసం ప్రణాళికలు రచిస్తోంది. ఇటీవలి కాలంలో మా ప్రాంతంలో ఒక పిక్నిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక ముస్లిం మహిళ ఆ పిక్నిక్‌లో పాల్గొనాలనుకుంది. కానీ ఆ కార్యక్రమంలో చేసే ప్రసంగాలు, ఇతర కార్యక్రమాల వల్ల ఆమె ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆమెకు స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర సేవికా సమితి ఉదయం నిర్వహించే శాఖలకు హాజరయ్యే మహిళలు చేతిలో లాఠీ కర్రలతో నడుచుకుంటూ వెళ్తారు.

గడిచిన దశాబ్ద కాలంలో బిజెపి ప్రభుత్వం...ఆరెస్సెస్ హిందూ జాతీయ ఎజెండాలో భాగమైన రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, ఎన్ఆర్‌సి లను అమలు పరిచింది. ఇటీవలే లోక్‌సభ వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. లోతుగా చూస్తే ఆరెస్సెస్, బిజెపికి మధ్య ఎలాంటి విభేదాలు లేవు. హిందూ రాజ్య స్థాపన అనే వారి ఐక్య లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన వ్యూహంలో కొన్ని విభేదాలు ఉండవచ్చు.

హెడ్గేవార్, గోల్వాల్కర్‌లు తమకు మార్గాన్ని చూపినందుకు నాగపూర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయంలో మోడీ వారికి నివాళులు అర్పించారు. ఏమిటి ఆ మార్గం? ఒకటి: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వపు విలువలతో కూడిన జాతీయవాదం కోసం కృషి చేస్తున్న భారత జాతీయోద్యమ విలువలకు దూరంగా ఉండటం. రెండు: భారతీయ ముస్లింలను, క్రిస్టియన్లను, కమ్యూనిస్టులను లక్ష్యంగా చేసుకోవాలంటూ గోల్వాల్కర్ చెప్పిన మాటలతో తమకు సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నప్పటికీ... ఆచరణలో మాత్రం ఆయన చెప్పినదాన్ని అక్షరాలా తుదివరకు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ 2025లో ఇటీవల జరిగిన ఈద్ వేడుకే దీనికొక స్పష్టమైన ఉదాహరణ. ఒక రాష్ట్రం ఈ పండుగ సందర్భంగా ఇవ్వాల్సిన సెలవు దినాన్ని 'ఐచ్ఛిక సెలవు దినం'గా మార్చింది. రోడ్లపై నమాజ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ, నమాజ్ చేస్తున్న వారిపై కొన్ని ప్రాంతాల్లో పోలీసులు దాడులు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఒకరు ఇంటి మేడపై నమాజ్ చేయడాన్ని కూడా నిషేధించారు. కాబట్టి గడిచిన పదేళ్ల మోడీ పాలన గోల్వాల్కర్ చెప్పిన విషయాలను నిజం చేస్తున్నదని గ్రహించాలి.

క్రైస్తవులకు సంబంధించిన విషయాలకు వస్తే ఒడిశా (అక్కడ మొదటిసారి బిజెపి ప్రభుత్వం ఉంది)లో చనిపోయిన వారికి అంత్యక్రియలు చేయడం సైతం అంత తేలికైన విషయం కాదని నివేదికలు వెల్లడిస్తున్నాయి. బాలాసోర్ జిల్లాలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 13(3)ఏ ను అనుసరించి ఆదివాసీ క్రైస్తవులు తమ గ్రామంలో మృత దేహాన్ని ఖననం చేసే హక్కు లేదని, తప్పు దారి పట్టించే వాదనలు చేస్తూ సార్నా మాఝీ అనే గిరిజన సంస్థ ఆదివాసీ క్రైస్తవులను గ్రామ బహిష్కరణ చేస్తామని బెదిరిస్తుంది.

ఆరెస్సెస్ భావజాలం నుండి ప్రేరణ పొందిన మోడీ, భారతదేశం అభివృద్ధి చెందుతుందని అదేపనిగా చెబుతున్నారు. ఒకసారి అంతర్జాతీయంగా సంతోషం, మత స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, ఆకలి, ప్రజాస్వామ్యం సూచికలను పరిశీలిస్తే భారతదేశం ర్యాంకు పతనం దిశలో ఉన్నట్టు తెలుస్తోంది.

మోడీ (ఆయన భావజాలం) ప్రకారం 'వికాస్' అంటే, ఇక్కడ అభివృద్ధి చెందడానికి చట్టాల్ని ఉల్లంఘించి దోచుకోవడం, బ్యాంకుల నుంచి దోచుకున్న పెద్ద మొత్తం డబ్బుతో దేశాన్ని విడిచి వెళ్ళడం అనిపిస్తుంది. కాబట్టి మాటలకు, చేతలకు మధ్య ఉండే సారూప్యత ఏమిటి? ఇటీవలి మోడీ నాగపూర్ పర్యటనకు ఒక స్పష్టమైన రాజకీయ లక్ష్యం ఉంది. ఆయన మాటలు ఎన్నికల ప్రయోజనాల కోసం ప్రజల దృష్టిని ఆకర్షించేవిగా ఉంటున్నాయి.

('న్యూస్ క్లిక్' సౌజన్యంతో)

అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై ఆర్మీ అధికారి దాడి

- విచారణకు సైన్యం ఆదేశం

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై ఆర్మీ అధికారి దాడి చేసిన ఘటనపై విచారణకు సైన్యం ఆదేశించింది. గురువారం సాయంత్రం తనిఖీలు జరుగుతున్న సమయంలో ఈ దాడి చేసినట్లు ఆరోపణలు వస్తుండటంతో సైన్యం ఈ నిర్ణయం తీసుకుంది. రాజౌరిలోని లామ్ ప్రాంతంలో కమాండర్ స్థాయి అధికారి సర్వీస్ రైఫిల్‌తో తలపై అనేకసార్లు కొట్టినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ లియాకత్ అలీ చెప్పారు. ఆ అధికారి దాడి కారణంగా తలపై ఏడు కుట్లుపడ్డాయన్నారు. తన సోదరిని ఆమె అత్తమామల వద్దకు తీసుకెళుతుండగా వాహనాన్ని ఆపారని, తాను తన అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్డును చూపించగా, అధికారి ఆగ్రహంతో దాడి చేశారని బాధితుడు చెప్పారు. 'మేమంతా సైన్యాన్ని చూసి గర్విస్తున్నాం. నన్ను ఎందుకు కొట్టారో నాకు తెలుసుకోవాలని ఉంది. కొందరు అధికారులు సైన్యం ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు' అని అన్నారు.

అణు చట్టాల్లో మార్పులు?

- అమెరికా సంస్థల కోసం మోడీ సర్కారు అడ్డగోలు చర్యలు
- విదేశీ కంపెనీలకు అవకాశమిస్తూ పార్లమెంటు సమావేశాల్లో సవరణలకు చర్యలు

న్యూఢిల్లీ : భారత్‌లోని అణు బాధ్యత చట్టాల్లో మోడీ సర్కారు మార్పులు తీసుకురానున్నట్టు తెలుస్తున్నది. విదేశీ సంస్థలను ఆకర్షించటం కోసం వీటిని సులభతరం చేసేందుకు కేంద్రం యోచిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వంలోని కొన్ని విశ్వసనీయ వర్గాలు ఈ విషయాన్ని తెలిపాయి. ఎక్విప్‌మెంట్ సప్లయర్స్(పరికరాల సరఫరాదారులు)పై ప్రమాద సంబంధిత జరిమానాలను పరిమితం చేయటానికి భారత్ తన అణు బాధ్యత చట్టాలను సులభతరం చేయాలని యోచిస్తున్నట్టు వివరించాయి. ముఖ్యంగా, యూఎస్ సంస్థలను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా మోడీ సర్కారు ఈ మార్పులు తీసుకురాబోతున్నదని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అణు సంస్థలను ఆకర్షించటం ద్వారా 2047 నాటికి అణు విద్యుత్ సామర్థ్యాన్ని 12 రెట్లు పెంచి 100 గిగావాట్స్ (జీడబ్ల్యు)కు చేరుకోవటాన్ని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నది. మోడీ సర్కారు అటువైపుగా ప్రతిపాదనలను చేస్తున్నట్టు తెలిసింది.

చట్టంలోని కీలక నిబంధన తొలగింపు

ఇందులో భాగంగా.. అణుశక్తి విభాగం రూపొందించిన ముసాయిదా చట్టం.. పౌర అణు బాధ్యత నష్ట చట్టం, 2010లోని కీలకమైన నిబంధనను తొలగిస్తుందని, ఇది సరఫరాదారులను ప్రమాదాలకు అపరిమిత బాధ్యతకు గురి చేస్తున్నదని సంబంధిత వర్గాలు వివరించాయి. అయితే, ఈ విషయంలో భారత అణుశక్తి విభాగం, ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ), ఆర్థిక మంత్రిత్వ శాఖ లు ఇప్పటి వరకు స్పందించలేదు. భారత్‌కు స్వచ్ఛమైన, అత్యవసర అణుశక్తి అవసరమని డెలాయిట్ దక్షిణాసియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ దేబాసిష్ మిశ్రా తెలిపారు. బాధ్యత పరిమితి అణు రియాక్టర్ల సరఫరాదారుల ప్రధాన ఆందోళనను తొలగిస్తుందని చెప్పారు. ఈ మార్పులు ప్రధానంగా అపరిమిత ప్రమాదాల కారణంతో ఎంట్రీని దూరంగా ఉన్న జనరల్ ఎలక్ట్రిక్ కో, వెస్టింగ్ హౌస్ ఎలక్ట్రిక్ కో వంటి యూఎస్ సంస్థల ఆందోళనలను తగ్గిస్తాయని భారత ప్రభుత్వం ఆశిస్తున్నది.

అమెరికాతో వాణిజ్యం కోసం..

అమెరికాతో వాణిజ్యం కోసం భారత్ ఈ చట్టం ఆమోదాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. గతేడాది 191 బిలియన్ డాలర్ల(రూ.16.30 లక్షల కోట్లకు పైగా) నుంచి 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల(రూ.42.69 లక్షల కోట్లకు పైగా)కు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచే లక్ష్యంతో భారత్, యూఎస్ మధ్య ఈ ఏడాది వాణిజ్య ఒప్పంద చర్చల కోసం సవరించిన చట్టం ఆమోదం చాలా కీలకమని విశ్లేషకులు అంటున్నారు. ఈ ఏడాది జులైలో ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సవరణలకు ఆమోదం లభిస్తుందని మోడీ సర్కారు విశ్వసిస్తున్నట్టు తెలిసింది.

ప్రతిపాదిత సవరణల ప్రకారం.. ప్రమాదం జరిగినపుడు సరఫరాదారు నుంచి పరిహారం పొందే ఆపరేటర్ హక్కు.. ఒప్పందం విలువకు పరిమితం చేయబడుతుంది. ఇది ఒప్పందంలో పేర్కొనవల్సిన కాలానికి కూడా లోబడి ఉంటుంది. అయితే, ఒక ఆపరేటర్ సరఫరాదారుల నుంచి కోరే పరిహారం మొత్తానికి, విక్రేతను ఎంతకాలం వరకు జవాబుదారీగా ఉంచవచ్చనే దానిపై చట్టం పరిమితిని నిర్వచించలేదు.

ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన పారిశ్రామిక ప్రమాదమైన భోపాల్ గ్యాస్ విపత్తు నుంచి భారతదేశ అణు బాధ్యత చట్టం, 2010 ఉద్భవించింది. భోపాల్ గ్యాస్ విపత్తు ఘటనలో యూఎస్ మల్టీనేషనల్ యూనియన్ కార్బైడ్ కార్ప్ యాజమాన్యంలోని కర్మాగారంలో 5000 మందికి పైగా మరణించారు. యూనియన్ కార్బైడ్ 1989లో కోర్టు వెలుపల 470 మిలియన్ డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించటానికి అంగీకరించింది. ప్రస్తుత అణుబాధ్యత చట్టం విదేశీ కంపెనీలను మార్కెట్ నుంచి సమర్థవంతంగా మూసివేసింది. అలాగే, 2008 అణు సహకారంపై ఒప్పందం కుదుర్చుకున్నప్పటి నుంచి యూఎస్-భారత్ సంబంధాలను దెబ్బతీసింది.

'అణు'పెట్టుబడులపై కేంద్రంతో భారతీయ కంపెనీల చర్చలు

పెరుగుతున్న ఇంధన డిమాండ్ నేపథ్యంలో భారత అణుశక్తిపై ప్రధానంగా దృష్టి సారించిందని నిపుణులు చెప్తున్నారు. ఇందులో భాగంగా ప్రయివేటు భారతీయ కంపెనీలు అలాంటి ప్లాంట్లను నిర్మించటానికి అనుమతించాలని ప్రతిపాదించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాపవర్, అదానీ పవర్, వేదాంత లిమిటెడ్ వంటి భారతీయ కంపెనీలు ఈ రంగంలో దాదాపు 5.14 బిలియన్ డాలర్ల(రూ.43,888 కోట్లకు పైగా) చొప్పున పెట్టుబడి పెట్టేందుకు ఇప్పటికే చర్చలు జరపటం గమనార్హం.



కోల్‌కతాలో నిర్వహించిన బహిరంగ సభ

బ్రిగేడ్ ర్యాలీ జయప్రదం చేయండి

- వాడవాడలా సిపిఎం బహిరంగ సభలు

కోల్‌కతా : ఈ నెల 20న కోల్‌కతాలో జరగనున్న బ్రిగేడ్ ర్యాలీ జయప్రదం కోసం సిపిఎం ఆధ్వర్యాన పశ్చిమబెంగాల్‌లో విస్తృతంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన బహిరంగ సభలకు కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, నాయకుల ప్రసంగాలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు సుజన్ చక్రవర్తి శుక్రవారం ఒక వీడియో సందేశం విడుదల చేశారు. 'రాష్ట్రంలో ఫ్యాక్టరీలు ప్రతిరోజూ మూతపడుతున్నాయి. కార్మికులను తొలగిస్తున్నారు. యువత పని వెతుక్కుంటూ వలస వెళ్లాల్సి వస్తోంది. బిజెపి, టిఎంసి ప్రభుత్వాలను వ్యతిరేకించే వారంతా బ్రిగేడ్‌ను విజయవంతం చేయాలి' అని విజ్ఞప్తి చేశారు.

కోల్‌కతాలోని శ్రామిక్ భవన్‌లో సిఐటియు, ఆలిండియా కిసాన్ సభ, ఆలిండియా ఫార్మ్ వర్కర్స్ యూనియన్, పశ్చిమ బెంగాల్ స్లమ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్‌కు చెందిన నాయకులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ ఉపాధి అవకాశాలు దారుణంగా క్షీణించాయన్నారు. మురికివాడలను తొలగిస్తున్నారని, రైతుల భూమి పట్టాలను లాక్కుంటున్నారని, కార్మిక నియమావళిని ప్రవేశపెట్టడం ద్వారా కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. ప్రజలు తమ హక్కులను అర్థం చేసుకుంటున్నారని అన్నారు. బిజెపి, టిఎంసిలను వ్యతిరేకించే వారంతా లక్షలాదిగా తరలివచ్చి, బ్రిగేడ్ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇలా రాజకీయ వ్యాఖ్యలెవరూ చేయలేదు

- రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్‌పై కపిల్ సిబాల్ ఆగ్రహం

న్యూఢిల్లీ : ఇప్పటి వరకూ ఏ రాజ్యసభ ఛైర్మన్ కూడా జగదీప్ ధన్‌ఖర్ మాదిరిగా రాజకీయ వ్యాఖ్యలు చేయలేదని రాజ్యసభ సభ్యులు కపిల్ సిబాల్ విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు బాధను, దిగ్భ్రాంతిని కలిగించాయని అన్నారు. 'రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు లేదు' అని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్ గురువారం చేసిన వ్యాఖ్యలపై సిబాల్ స్పందించారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'రాజ్యసభ ఛైర్మన్ ఒక పార్టీ ప్రతినిధిగా వ్యవహరిస్తే ఈ కుర్చీ గౌరవం తగ్గుతుంది. ధన్‌ఖర్ ప్రకటనలు న్యాయవ్యవస్థకు గుణపాఠం చెబుతున్నట్లుగా కనిపిస్తోంది. ధన్‌ఖర్ వ్యాఖ్యలు తటస్థంగా లేవు. రాజ్యాంగబద్ధంగా లేవు' అని విమర్శించారు. 'న్యాయవ్యవస్థపై కార్యనిర్వాహక వర్గం (మంత్రులు, రాజ్యసభ ఛైర్మన్) ఈ విధంగా దాడి చేయకూడదు. ఎందుకంటే న్యాయవ్యవస్థ తనను తాను రక్షించుకోదు. ఈ నాయకులే న్యాయవ్యవస్థను రక్షించుకోవాలి. ఎందుకంటే న్యాయవ్యవస్థ స్వాతంత్ర్య దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రాథమికమైనది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్నది రాజ్యాంగ విరుద్ధం' అని కపిల్ సిబాల్ స్పష్టం చేశారు. 'ప్రస్తుతం ఏ సంస్థపైనా అయినా విశ్వాసం ఉందంటే అవి న్యాయ సంస్థలు హైకోర్టు, సుప్రీంకోర్టుపైనే.. అయినా ప్రభుత్వంలోని వారికి కోర్టుల నిర్ణయాలు నచ్చనప్పుడు.. కోర్టులు పరిమితి దాటిపోయాయని విమర్శిస్తారు. కోర్టుల నిర్ణయాలు నచ్చినా.. ప్రతిపక్షం విమర్శలు చేస్తే అది సుప్రీంకోర్టు నిర్ణయం అని చెబుతారు' అని సిబాల్ చెప్పారు. ఆర్టికల్ 370, రామజన్మభూమిపై సుప్రీంకోర్టు తీర్పును సిబాల్ ఉదాహరించారు.

మైనారిటీలకు రక్షణేది?

- జైన ఆలయం కూల్చివేతపై అఖిలేష్ ఆగ్రహం

లక్నో : ఇటీవల ముంబైలో జైన ఆలయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం కూల్చివేయడాన్ని సమాజ్ వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఖండించారు. దేశవ్యాప్తంగా ఉన్న జైన సమాజాన్ని బిజెపి ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. 'నేటి కాలంలో దేశంలో మైనారిటీగా ఉండడం ఒక శాపంగా మారుతోంది. బిజెపి ప్రభుత్వాలు వారిని టార్గెట్ చేయడంతో.. ప్రస్తుతం జైన సమాజం అభద్రత, అనిశ్చితిలో ఉంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తోంది' అని అఖిలేష్ యాదవ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ సింగోలి జైన సన్యాసులపై బిజెపి నేతల దాడి, ముంబైలో జైన ఆలయం కూల్చివేత, గుజరాత్ శ్రీ గిర్నార్, శ్రీ సమ్మేద్ శికర్ జీ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, ఉత్తరప్రదేశ్ బాగ్‌పత్‌లో జైన విగ్రహ ప్రతిష్టను అడ్డుకోవడం తదితర ఘటనలను ఆయన గుర్తు చేశారు. 'జైన సమాజం పిడిఎ (పిచ్డా దళిత అల్పసంఖ్యాక్) కూటమిలో భాగం. ఈ సమాజంపై బిజెపి దాడులు చేయడం అన్యాయం. జైన సమాజాన్ని నాశనం చేయాలని బిజెపి భావిస్తోంది. జైనులపై జరిగే దాడులను వ్యతిరేకిస్తున్నాం.. అండగా ఉంటామని' పేర్కొన్నారు.

మయన్మార్ 'సైబర్' బాధితులు భారత్‌కు

యాంగోన్ (మయన్మార్) : సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న నలుగురు భారతీయుల్ని స్వదేశానికి తిప్పిపంపినట్లు మయన్మార్ అధికారులు ప్రకటించారు. ఇక్కడి భారత రాయబార కార్యాలయం అధికారుల ద్వారా వారు తిరిగివెళ్లడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు శుక్రవారం తెలిపారు. నకిలీ ఉద్యోగ ప్రకటనల ఉచ్చులో పడవద్దని ఈ సందర్భంగా మయన్మార్ అధికారులు హెచ్చరించారు. మోసపూరిత ప్రకటనలు చూసి సైబర్ – స్కామ్ నెట్‌వర్క్ వలలో ఇటీవల నలుగురు భారతీయులు చిక్కుకున్నారు. హపాఅన్ నగరంలో మోసగాళ్ల వలలో చిక్కుకున్న ఈ నలుగురిని రాజధాని యాంగోన్‌కు తీసుకొచ్చిన మయన్మార్ అధికారులు అక్కడ ఉన్న భారత రాయబార కార్యాలయానికి అప్పగించారు.

కులవివక్ష అంతానికి రోహిత్ వేముల చట్టం

- సిద్ధరామయ్యకు రాహుల్ లేఖ

న్యూఢిల్లీ : విద్యా వ్యవస్థలో కుల వివక్షను అంతం చేయడానికి రోహిత్ వేముల పేరుతో ఒక చట్టం తీసుకురావాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఈ నెల 16న రాసిన లేఖను ఆయన తాజాగా ఎక్స్‌లో షేర్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఎదుర్కొన్న కుల వివక్షను రాహుల్‌గాంధీ గుర్తు చేశారు. 'ఒకసారి అంబేద్కర్, ఆయన బంధువులు ఎడ్లబండిపై ప్రయాణం చేస్తూ ఆకలితోనే నిద్రపోవాల్సి వచ్చింది. వారి దగ్గర పుష్కలంగా ఆహారం ఉన్నా నీళ్లు దొరకని కారణంగా ఆ ఆహారాన్ని వాళ్లు తినలేకపోయారు. అంటరానివారి పేరుతో వారికి నీళ్లు దొరకలేదు' అని రాహుల్ గుర్తు చేశారు. పాఠశాల జీవితంలోనూ అంబేద్కర్ అనేక అవమానాలను, వివక్షలను ఎదుర్కొన్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'ఇప్పటికీ మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఒబిసిలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు క్రూరమైన వివక్షను ఎదుర్కోవలసి రావడం సిగ్గుచేటు' అని రాహుల్‌గాంధీ చెప్పారు. కాబట్టి రోహిత్ వేముల చట్టాన్ని చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరుతున్నానని లేఖలో రాహుల్ తెలిపారు.

మడకశిర నియోజకవర్గంలో రెండు సబ్‌స్టేషన్లు ప్రారంభం

- వైపిపి అంతా అవినీతిమయం : రాష్ట్ర మంత్రులు

ప్రజాశక్తి - మడకశిర (శ్రీసత్యసాయి జిల్లా)

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రోళ్లఅగలి మండలాల్లో రెండు నూతన సబ్‌స్టేషన్ల ప్రారంభం, ఒక సబ్‌స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ భూమిపూజ చేశారు. అంతకుముందు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసిపి నాయకులు తెరతీశారన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ... మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామని చెప్పారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... మడకశిరలో విద్యుత్ సమస్య పరిష్కారానికి మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... మడకశికరలో రూ.ఏడు వేల కోట్లతో సోలార్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారథి, ఉమ్మడి అనంతపురం జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

Palnadu Dist

పశుపోషకులకు ఊతమేదీ..?

- షెడ్లు పూర్తయినా అందని బిల్లులు
- రూ.11 కోట్ల పైనే పెండింగ్
- మంత్రి పవన్ ప్రారంభించినా రాని బిల్లు
- పాడి రైతుల ఎదురు చూపులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్భాటంగా నిర్మిస్తున్న గోకులం షెడ్లకు బిల్లులు మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం పాడి రైతులు గత 4 నెలలుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో నూతనంగా నిర్మించిన షెడ్లను ఆయన ప్రారంభించారు. రెండు నెలలు దాటిపోయినప్పటికీ ఆ షెడ్ల బిల్లు కూడా నేటికీ జమ కాలేదు. ఈ నేపథ్యంలో అప్పులు చేసి నిర్మించుకోవడంతో నెల తరబడి సొమ్ములు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పశు పోషకులకు ప్రభుత్వం ఇచ్చే ఊతమేదీనా అంటూ ప్రశ్నలు ఈ సందర్భంగా వినిపిస్తున్నాయి.

కాకినాడ జిల్లాలో 1380 షెడ్లు మంజూరు కాగా ఇందుకు రూ.30.14 కోట్ల నిధులు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకూ పలు మండలాల్లో 1,055 షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం, షెడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం పశువుల షెడ్లు రూపంలో వాటి నిర్మాణాలకు పథకం ఏర్పాటు చేసింది. ఈ పథకంలో పశువైద్యాధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులను భాగస్వామ్యం చేసింది. 2 ఆవులు గానీ, గేదెలుగానీ ఉంటే రూ.1.15 లక్షలు, 4 ఆవులుగానీ, గేదెలు గానీ రూ.1.66 లక్షలు, 6 ఆవులుగానీ గేదెలుగానీ ఉంటే రూ.2.30 లక్షల చొప్పున అందిస్తోంది. 20 గొర్రెలు ఉంటే రూ.1.30 లక్షలు, 50 గొర్రెలకు రూ.2.30 లక్షలు, 100 కోళ్ల పెంపకానికి రూ.87వేలు, 200 కోళ్ల పెంపకానికి రూ.1.32 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఇందులో లబ్దిదారుని వాటా 10 శాతం మాత్రమే. దీంతో ఆయా మండలాల్లో అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో అనేకమంది అప్పులు చేసి నిర్మాణాలు పూర్తి చేశారు. లబ్దిదారులు ఎంపికలో కూటమి ప్రభుత్వం వివక్ష చూపించిందనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. తమ పార్టీలకు అనుకూలంగా ఉన్నవారినే ఎంపిక చేశారనే ఆరోపణలు గట్టిగానే వినిపించాయి. గతేడాది ఆగస్టులోనే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆ సమయంలోనే కూటమి నేతలు సూచించిన వారికే లబ్ది చేకూరేలా అధికారులు వ్యవహరించారనే వాదనలు వచ్చాయి.

పెండింగ్‌లో బిల్లులు

గోకులం షెడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పూర్తి చేయాలని అధికారుల ఆదేశాలు జారీ చేయడంతో అనేకమంది పాడి రైతులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేశారు. నిర్మాణాలు పూర్తయినా బిల్లులు పడలేదని లబ్దిదారులు అంటున్నారు. నిర్మాణాలు పూర్తయినా గతేడాది నవంబర్ నుంచి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పిఠాపురం మండలంలో 118 శాంక్షన్ కాగా 107 నిర్మాణాలు పూర్తయ్యాయి. వీరిలో ఒక్కరికి మాత్రమే బిల్లు అందింది. మల్లం గ్రామానికి చెందిన పాటి రాజాబాబుకు రూ.1,79,783 బిల్లు పడింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం మండలం కుమారపురంలో ఈ ఏడాది జనవరి 10న ఆర్భాటంగా ప్రారంభించిన షెడ్‌కు నేటికీ బిల్లు అందలేదు. రూ.1.85 లక్షల బిల్లు కోసం పాడి రైతు యాతం నాగేశ్వరరావు అప్పటి నుంచి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకుంటున్న పాపాన పోవడం లేదు. అప్పు చేసి షెడ్డు నిర్మాణానికి వెచ్చించగా త్వరితగతిన బిల్లును మంజూరు చేయాలని ఆయన కోరుతున్నారు. ఇదే నియోజకవర్గంలోని యు.కొత్తపల్లి మండలంలో 46, గొల్లప్రోలు మండలంలో 32 షెడ్లు పూర్తి కాగా అరకొర మందుకే బిల్లులు అందాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా దాదాపు 11.35 కోట్లు బిల్లులు లబ్దిదారులకు అందాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి నిర్మాణాలు పూర్తయిన వాటికి బిల్లులు మంజూరు చేయాలని జిల్లాలోని రైతులు (లబ్దిదారులు) కోరుతున్నారు.

నాలుగు రైళ్లు దారి మళ్లింపు

ప్రజాశక్తి-రాయదుర్గం

గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో గుంతకల్లు, గుత్తి, ధర్మవరం రైల్వే స్టేషన్ల నడుమ అభివృద్ధి పనులు జరుగుతున్న దృష్ట్యా 4 రైళ్లను దారి మళ్లించినట్లు నైరుతి రైల్వే ముఖ్య సమాచార అధికారి బిఎల్.శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16591/92 హుబ్బళ్లి మైసూర్ మధ్య నడిచే రైలు మే 11 నుండి 17వ తేదీ వరకూ గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం మార్గంలో కాకుండా బళ్లారి, రాయదుర్గం, చిక్కజాజూరు, యశ్వంత్‌పూర్ మార్గంలో నడుస్తుంది. 16531/32 బెంగళూరు (ఎస్‌బిసి)–అజ్మీర్ మధ్య నడిచే రైలు మే 12, 15వ తేదీ గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం మార్గం లో కాకుండా యశ్వంత్‌పూర్, చిక్కజాజూరు, బళ్లారి, హుబ్బళ్లి మార్గంలో నడుస్తుంది. 16533 భగత్ కోటి(జోధ్‌పూర్)–బెంగళూరు మే 14వ తేదీ హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు మీదుగా కాకుండా బళ్లారి, రాయదుర్గం, చిక్కజాజూరు, యశ్వంత్‌పూర్ మార్గంలో నడుస్తుంది. ప్రయాణికులు ఈ విషయాలను గమనించాలని శివకుమార్ సూచించారు.

అదానీ కంపెనీ ఎదుట రైతుల నిరసన

ప్రజాశక్తి - తాడిమర్రి

తాడిమర్రి మండల పరిధిలోని దాడి తోట చిల్ల కొండయ్య పల్లి పెద్దకోట్ల గ్రామ సరిహద్దుల్లో చిత్రావతి రిజర్వాయర్ నందు నిర్మిస్తున్న అదాని హైడల్ పవర్ ప్రాజెక్టు వద్ద దాడి తోట గ్రామ రైతులు శుక్రవారం ధర్నా చేశారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఏర్పడిన ధూళి కాలుష్యంతో పంటనష్టపోయిన తమకు పరిహారం అందజేయడంలో అన్యాయం జరిగిందని విమర్శిస్తూ ఆందోళనకు దిగారు. అధికంగా పంట నష్టపోయిన రైతులు కంటే పంట నష్టం లేని రైతులకు ఎక్కువ మోతాదులో డబ్బులు చెల్లించారని పలువురు రైతులు ఆందోళకు దిగారు. దీంతో అదాని కంపెనీ యాజమాన్యం రైతులతో చర్చలు జరిపింది. తమకు తగిన పంట నష్ట పరిహారం చెల్లించడం లేదని మహిళా రైతు లక్ష్మీదేవి వాపోయారు. అధికారులు నాయకులు కలిసి రైతులను సగిస్తున్నారని ఆరోపించింది.

ఎపి పిజి సెట్‌కు దరఖాస్తులు ఆహ్వానం : చైర్మన్

ప్రజాశక్తి - ఎస్‌వియు క్యాంపస్

రాష్ట్రవ్యాప్తంగా స్విమ్స్, జెఎన్‌టియు వర్సిటీలలోని వివిధ పిజి సైన్స్ కోర్సులతోపాటు, దాదాపుగా 17 విశ్వ విద్యాలయాలలో 2025–26 అకడమిక్ సంవత్సరానికి చేరే ఆసక్తి ఉన్న అభ్యర్థుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ పీజీ సెట్ చైర్మన్, ఎస్‌వియు ఇంచార్జి విసి ఆచార్య సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనలియర్, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వివిధ కోర్సులలో చేరేందుకు అర్హులన్నారు. దరఖాస్తులను విద్యార్థులు, అభ్యర్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 2వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు ఓసీ విద్యార్థులు రూ.850, బిసి విద్యార్థులు రూ.750, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.650 రూపాయల ఆన్లైన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎపి పిజి సెట్ కన్వీనర్ ఆచార్య విసి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ ఆచార్య సురేంద్రబాబు కొంగర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పిజి సెట్ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ఆరో సెమిస్టర్ పూర్తి అవగానే వివిధ పిజి కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. దీనికి సంబంధించిన కోర్సులకు సంబంధించి ఎలిజిబిలిటీ క్రైటీరియా వివరాలను సమాచారం పూర్తిగా వెబ్సైట్లో అందుబాటులో ఉందని వెల్లడించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష 153 కోర్సుల్లో చేరడానికి 31 సబ్జెక్ట్స్ పరీక్షలను జూన్ 6 నుంచి 13 వరకు మూడు సెషన్స్ లలో నిర్వహిస్తారని, 13 పాత జిల్లా కేంద్రాలను ఆధారంగా దాదాపు 35 పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఆర్ట్స్, కామర్స్, ఎడ్యుకేషన్, సైన్సెస్ లలో 30,534 సీట్లకు పిజిసెట్–2025 నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సారి అడ్మిషన్లలో పిజి కోర్సుల్లో విద్యార్థులు బాగా చేరతారని ఆకాంక్షించారు.

ఉపాధికి కేంద్రం తూట్లు

- పని ప్రదేశంలో కానరాని సదుపాయాలు
- సమ్మర్ అలవెన్స్ రద్దుతో దిక్కుతోచని స్థితిలో కార్మికులు



ప్రజాశక్తి - అమలాపురం (కోనసీమ జిల్లా)

ఉపాధి హామీ చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తోంది. వేసవి కాలం ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో బతుకు జీవుడా అంటూ ప్రతి ఒక్కరూ కూలీ పనులకు వెతుకుతున్నారు. మారిన జీవన విధానంలో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులకు వెళుతున్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం ఇప్పుడు తూతూ మంత్రంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. పేద కూలీలకు ఏడాదిలో వందరోజుల పనిదినాలు కల్పించే దిశగా తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం చిన్నగా తూట్లు పొడిచేలా కనిపిస్తోంది. గతంలో ప్రతి పనిదగ్గర మెడికల్ కిట్స్ ఉండేవి. ప్రస్తుతం అవి కనిపించడం లేదు. ఉపాధి హామీ కూలీలకు ఆరోగ్యం బాగాలేకపోయినా వారే మందులు తెచ్చుకోవాలి. గతంలో టెంట్లు, మజ్జిగ, మంచినీరు ఇచ్చేవారు. ప్రస్తుతం కూలీలే ఇళ్ల వద్ద నుంచి నీళ్ల తెచ్చుకుంటున్నారు. చెట్ల నీడలోనే సేద తీరుతున్నారు. గతంలో ఉన్న సదుపాయాలు ప్రస్తుతం కనిపించడం లేదు. ఉపాధి హామీ చట్టం కూలీలకు భరోసా ఇవ్వని నేపథ్యంలో ఇతర పనులకు కూలీలు వెళ తున్నారు. వేసవి కాలం కావడంతో ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలని చెబుతున్నా అందుకు సంబంధించిన చర్యలు మాత్రం అధికారులు చేపట్టడం లేదు. గతంలో అయితే డ్వామా అధికారులు గ్రామాల్లోనూ ప్రత్యేకంగా ఆరోగ్య పరిరక్షణ కోసం కిట్ అందజేసేవారు. ప్రస్తుతం ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక సదుపాయాలు ఏమీ కానరావడం లేదు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 22 మండలాల్లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో మాత్రమే మెడికల్ కిట్స్ దర్శనమిస్తున్నాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అందుకు సంబంధించిన నిధులు అందుబాటులో లేవని అధికారులు చెబుతున్నారు. కూలీల వేతనంతోపాటు, మెడికల్ మెటీరియల్ కూడా సకాలంలో అందడంలేదు. అధికారులు ప్రతి వారం కూలీలు చెల్లిస్తున్నామని చెబుతున్నా కింద స్థాయిలో అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. పని ప్రదేశాల్లో స్థానిక అధికారులు కూలీలకు టెంట్లు, మజ్జిగ, వాటర్ సదుపాయం కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నా కేవలం కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఈ సౌకర్యాలు పరిమితమయ్యాయి. అలాగే కూలీలకు గునపం, పార, గంపలు, గొడ్డలి, తట్టలు వంటి పనిముట్లు అందజేసే రుసుము కూడా ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. వేసవి సమయంలో రెండు పూటలా పని వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని ఎండ దెబ్బకు కూలీలు సొమ్మ సిల్లి పడిపోయే ప్రమాదం కూడా ఉందని కూలీలు ఆరోపిస్తున్నారు.

జిల్లాలో 1.51 లక్షల జాబ్ కార్డులు యాక్టివ్‌లో ఉన్నాయి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2.23 లక్షల జాబ్ కార్డులు మంజూరు చేయగా 1.51 లక్షల జాబ్ కార్డులు మాత్రమే యాక్టివ్ లో ఉన్నాయని జిల్లా డ్వామా పీడీ మధుసూదన్‌రావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 92వేల700 మంది ఉపాధి హామీ కూలీలు ఉపాధి పొందుతున్నారన్నారు. వీరిలో అత్యధికంగా 65 శాతం అంటే దాదాపు 60 వేల మంది మహిళా ఉపాధి కూలీలు ఉండగా మిగిలిన 35 శాతం అనగా 32 వేల మంది పురుషులు ఉపాధి హామీ కూలీలు ఉన్నారన్నారు. ఉపాధి హామీ కూలీకు రోజువారి పనికి గాను రూ.291.54 వేతనంగా అందిస్తున్నారన్నారు. జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు వేతనాల కింద రూ.11,967.54 లక్షల ఖర్చు చేస్తున్నారని 2025 మార్చ్ 31 వరకు ఉపాధి హామీ 69.21 కోట్లు బకాయి వేతనాలను చెల్లించాలన్నారు.

105 మామిడిచెట్లు నరికివేత

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని చిత్రచేడు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మామిడి చెట్లను నరికివేసిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్రచేడు గ్రామానికి చెందిన చిన్ననారాయణ, లక్ష్మన్న, సూర్యనారాయణ, చిన్నపుల్లన్న రైతుల పొలాల్లో మూడేళ్ల క్రితం మామిడి మొక్కలను నాటారు. వీరిపై కక్షకట్టిన కొందరు వారిని ఆర్థికంగా నష్టం చేకూర్చాలని ఉద్దేశంతో గురువారం రాత్రి తోటలోకి ప్రవేశించి నాలుగు ఎకరాల్లో నాటుకున్న సుమారు 105 మామిడి చెట్లను నరికివేశారు.

కాంట్రాక్టర్ల ప్రయోజనానికే బైపాస్

- కొంతమంది భూముల ధరలు పెంచేందుకు ప్రయత్నం
- రైతుల భూములకు రక్షణ కల్పించాలి
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎపి రైతుసంఘం వినతులు

ప్రజాశక్తి-కొత్తవలస (విజయనగరం జిల్లా)

శృంగవరపుకోటకు బైపాస్ అవసరం లేదని, కాంట్రాక్టర్ల ప్రయోజనానికే ఆ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఎపి రైతుసంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు 516బి జాతీయ రహదారికి సంబంధించి బైపాస్‌లో భూములు కోల్పోతున్న కొత్తవలస, శృంగవరపుకోట మండలాల రైతులు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు శుక్రవారం వినతులు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుద్దరాజు రాంబాబు, పోరాట కమిటీ కన్వీనర్ మద్దిల రమణ, కో–కన్వీనర్ గొంప కృష్ణమూర్తి మాట్లాడుతూ బైపాస్ ఆవశ్యకత శృంగవరపుకోటకైతే అవసరం లేదని స్పష్టంచేశారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం, కేంద్రమంత్రుల భూముల పక్క నుంచి బైపాస్ తీసుకెళ్లి, భూమికి రేటు పెంచడం కోసం పేద రైతుల పొట్ట కొట్టడం సరికాదని చెప్పారు. ప్రస్తుతం విశాఖ–అరకు రహదారిని విస్తరిస్తే సరిపోతుందని, భూమి కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. మరోవైపు ప్రస్తుత మార్కెట్ విలువకు, ప్రభుత్వ ధరకు ఐదు నుంచి పది రెట్ల వ్యత్యాసం ఉందన్నారు. రైతుల భూములను సేకరిస్తే, మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

శింగనమలలో తమ్ముళ్ల బాహాబాహీ

- ఇన్‌ఛార్జి మంత్రి ఎదుటే పరస్పరం సవాళ్లు
- అనంత ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఘర్షణ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శింగనమల నియోజకవర్గంలో టిడిపి అధికారంలో లేనప్పటి నుంచి ఆ పార్టీ ముఖ్య నేతల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బండారు శ్రావణి ఉన్నప్పటికీ టుమెన్ కమిటీని వేశారు. ఈ గొడవల నడుమే ఆ నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేగా బండారు శ్రావణి గెలుపొందారు. అదే విధంగా రాష్ట్రంలోనూ టిడిపియే అధికారంలో వచ్చింది. అయినా ఇప్పటికీ టుమెన్ కమిటీనే కాకుండా ఇతర నేతలతోపాటు, ఎమ్మెల్యే బండారు శ్రావణి మధ్య సయోధ్య లేదు. ఈ ప్రభావం ఆయా మండలాల్లోని నేతల మధ్య వరకు ఉంది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు గ్రూపులుగా విడిపోయి ఉన్నారు. ఒక గ్రూపునకు మరొక గ్రూపునకు మధ్య పొసగడం లేదు. దీంతో ప్రతి పనిలోనూ రెండు గ్రూపుల మధ్య తగాదాలతో పనులు ముందుకు సాగడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి టిజి.భరత్ పార్టీ సమావేశం కోసమని శుక్రవారం నాడు అనంతపురం నగరానికి విచ్చేశారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్దకు నియోజకవర్గ నాయకులు విచ్చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణికి వ్యతిరేకంగా ఆమె ఎదుటే ఇన్‌ఛార్జీ మంత్రి టిజి.భరత్‌కు ఫిర్యాదులు అందజేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కంటే ఆమె తల్లి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆమె పనిచేసిన కార్యకర్తలకు తీరని అన్యాయం చేస్తోందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎదురొడ్డి నిలబడి ఎంపిటిగా గెలుపొందిన తమకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని వెస్టునరసాపురం అంజనమ్మ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. యల్లనూరు మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్ల లో అన్యాయం చేసారంటూ వాసాపురం బాబు, అదే మండలానికి చెందిన బొప్పేపల్లి రవిల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అతిథి గృహం ఆవరణంలో పరస్పరం బాహాబాహీకి దిగారు. పోలీసులు ఇరువర్గాలను బయటకు పంపించారు. అక్రమ కేసులతో తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కణంపల్లి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా శింగనమల నియోజకవర్గంలోని గ్రూపు తగాదాలు శుక్రవారం నాడు బాహాటంగానే జరిగాయి. అయితే ఇప్పటికీ కూడా ఈ తగాదాలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాత్రం ఇవి అన్నదమ్ముల మధ్య గొడవలేనని చెప్పడం గమనార్హం. మొత్తానికి శింగనమల నేతల మధ్య సయోధ్య ఎప్పటికి కుదేరేనోనని చూడాల్సి ఉంది.

భూ సమస్యలపై 21న మన్యం కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లాలో భూ సమస్యలపై ఈనెల 21న కలెక్టరేట్ వద్ద ధర్నా జరగనుందని,భూ సమస్యలు ఉన్న గిరిజనులు పేదలు, దళితులు ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని శంబరలో గిరిజన సంఘం మండల కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ అధికారులు భూసమస్యలను సక్రమంగా పరిష్కరించడంలేదని, ఈ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గిరిజన, దళితులు, పేదలు నష్టపోతున్నారని అన్నారు. మండలంలోని దళితులకు ఇచ్చిన 22 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని, హైకోర్టు అనేక సంవత్సరాల క్రితం సర్వే చేసి రిపోర్టు కోర్టుకు సమర్పించమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రెవిన్యూ అధికారులు ఇంతవరకూ పట్టించుకోలేదని అన్నారు. ఈ సమస్యలన్నింటిపై ఈనెల 21న తలపెట్టిన కలెక్టరేట్ వద్ద ధర్నాకు ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌వై నాయుడు, గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అల్లు ఆదినారాయణ, నాయకులు దాడి సింహాచలం, గిరిజన సంఘం నాయకులు అనిల్ పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి – 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) 1) మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ మరియు హామీదారు శ్రీ శౌంఠినేని వెంకటేశ్వరరావు, సర్వే నెం.లు 665/1బి, 668/1, అద్దంకి – నార్కెట్‌పల్లి ఇంటర్‌స్టేట్ హైవే ప్రక్కనే, కామేపల్లి (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా.ఏపి. **2) శ్రీ శౌంఠినేని వెంకటేశ్వరరావు** (మేనేజింగ్ పార్టనర్) తండ్రి : పేరయ్య, డి.నెం. 7–213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు** (పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం. 7–294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **4) శ్రీ శౌంఠినేని నవీన్ చౌదరి** (పార్టనర్) తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7–213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **5) శ్రీమతి శౌంఠినేని లక్ష్మి** (పార్టనర్) భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7–213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా,ఎపి. **6) శ్రీమతి గుడె రాజేశ్వరి** (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం. 7–294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **7) శ్రీమతి యార్లగడ్డ శ్రీదేవి** (పార్టనర్), భర్త : యార్లగడ్డ అనీల్‌కుమార్, డి.నెం. 7–294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **8) శ్రీ రవి జితేంద్ర దత్** (పార్టనర్) తండ్రి : రవి భగత్ దత్, డి.నెం. 11–3–53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఎపి. **9) శ్రీ రవి భగత్ దత్,** తండ్రి : ఆర్. హైమారావు, డి.నెం. 11–3–53, కైలాష్ భవన్ రోడ్డు, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఎపి. **10) శ్రీ యార్లగడ్డ అనీల్‌కుమార్,** తండ్రి : దశరథరామయ్య, డి.నెం. 7–294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **11) శ్రీమతి చింతలపూడి మంగమ్మ,** భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7–294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **12) మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్,** సర్వే నెం. 788/1, 817/1, 812–2, 816/1, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఎపి. **13) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్,** సర్వే నెం. 787, బిఎస్ఎల్ మైక్రోవేవ్ సిస్టమ్ ఎదురుగా, పిడుగురాళ్ళ, కారంపూడి రోడ్డు, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా, ఎపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ మరియు మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021, 02-09-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 11-03-2022, 05-02-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ–వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ–వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ–వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021, 02-09-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది)

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి : ఆస్తి – 1 : శ్రీ రవి జితేంద్ర దత్ గారి పేరిట గుంటూరు జిల్లా – 522201, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 27–14–12/1, డి.నెం. 501/1 వద్ద ప్లాట్ నెం. 44కి చెందిన 902.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 45కి చెందిన స్థలము – 103 అ॥, **దక్షిణం :** 80 అ॥ రోడ్డు, వెడల్పు – 40 అ॥, **పడమర :** ప్లాట్ నెం.లు 42, 43కి చెందిన స్థలము – 100 అ॥ **ఉత్తరం :** రవి ప్రవాస్‌దత్ మరియు భగత్‌దత్ మరియు ఇతరుల స్థలము – 80 అ॥.

ఆస్తి 2 : ఐటమ్ నెం. 1 : ఎ.పి., గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం.లు 665/1బి, డి.నెం. 665/1, & 668 వద్ద ఎకరా 2.85 సెంట్ల విస్తీర్ణంలోని రూరల్ ఇండస్ట్రియల్ భూమి మరియు బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, అనగా ఐటమ్ నెం. 2 స్థలము. **దక్షిణం :** పూసల రామయ్య గారి భూమి, **పడమర :** యర్రం సుబ్బారావు గారి భూమి, **ఉత్తరం :** ఎన్.ఎస్.పి. కెనాల్.

ఐటమ్ నెం. 2 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ మరియు మండలం, కామేపల్లి గ్రామ పంచాయితీ లిమిట్స్, డి.నెం. 668, కామేపల్లి రెవిన్యూ గ్రామం వద్ద ఎకరా 0.004 సెంట్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌కి చెందినది. **హద్దులు : తూర్పు :** బైపాస్ రోడ్డు, **దక్షిణం :** బూసి విమలమ్మ గారి భూమి, **పడమర :** మెస్సర్స్ వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌కి చెందిన స్థలము అనగా ఐటమ్ నెం. 1, **ఉత్తరం :** ఎన్.ఎస్.పి కెనాల్

ఆస్తి 3 : ఎపి, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, కామేపల్లి గ్రామం & పంచాయితీ, నేషనల్ హైవే రోడ్డు, సబ్ డివిజన్ డి.నెం. 665/1బి, డి.నెంబర్లు 665/1 & 668 వద్ద రూరల్ ఇండస్ట్రియల్ భూమి & బిల్డింగ్ మరియు ప్లాంట్ & మెషినరీ (వంశధార జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్‌కి చెందినది)

ఆస్తి 4 : శ్రీ రవి జితేంద్ర దత్ గారి పేరిట గుంటూరు జిల్లా – 522201, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 27–14–12/1, డి.నెం. 506/1 వద్ద ప్లాట్ నెం. 39కి చెందిన 333.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** రవి ప్రవాస్‌దత్ మరియు భగత్ దత్ మరియు ఇతరులకు విక్రయించిన స్థలము – 40 అ॥., **దక్షిణం :** ప్లాట్ నెం. 40కి చెందిన స్థలము – 75 అ॥, **పడమర :** 40 అ॥ల రోడ్డు, వెడల్పు – 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 38కి చెందిన స్థలము – 75 అ॥

ఆస్తి 5 : శ్రీ రవి జితేంద్ర దత్ గారి పేరిట గుంటూరు జిల్లా – 522201, తెనాలి, బుర్రిపాలెం రోడ్డు, మున్సిపల్ కంపోస్ట్ యార్డ్ దగ్గర, దగ్గరి డోర్ నెం. 27–14–12/1, డి.నెం. 506/1 వద్ద ప్లాట్ నెం. 40కి చెందిన 333.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి. **హద్దులు : తూర్పు :** రవి ప్రవాస్‌దత్ మరియు భగత్ దత్ మరియు ఇతరులకు విక్రయించిన స్థలము – 40 అ॥., **దక్షిణం :** ప్లాట్ నెం. 41కి చెందిన స్థలము – 75 అ॥, **పడమర :** 40 అ॥ల రోడ్డు, వెడల్పు – 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 39కి చెందిన స్థలము – 75 అ॥

ఆస్తి 6 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డి.నెం. 520/బి1 వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. **హద్దులు : తూర్పు :** శౌంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి – 84.5 అ॥, **దక్షిణం :** జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ – 67 అ॥, **పడమర :** లంకపల్లి జ్యోతి ఇల్లు – 84 అ॥ 5 అంగుళాలు, **ఉత్తరం :** బజారు – 68 అ॥.

షెడ్యూల్ – బి : ఎ.పి., గుంటూరు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7–215/5, డి.నెం. 520/బి1 వద్ద అవిభక్త మరియు పేర్కొనబడని ఏరియా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 401కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శౌంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కారిడార్ & ఫ్లాట్ నెం. 402, **పడమర :** కారిడార్ & ఫ్లాట్ నెం. 404, **ఉత్తరం :** శూన్యాకాశము.

ఆస్తి 7 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డి.నెం. 520/బి1 వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. **హద్దులు : తూర్పు :** శౌంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి – 84.5 అ॥, **దక్షిణం :** జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ – 67 అ॥, **పడమర :** లంకపల్లి జ్యోతి ఇల్లు – 84 అ॥ 5 అంగుళాలు, **ఉత్తరం :** బజారు – 68 అ॥.

షెడ్యూల్ – బి : ఎ.పి., గుంటూరు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7–215/5, డి.నెం. 520/బి1 వద్ద అవిభక్త మరియు పేర్కొనబడని ఏరియా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 402కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శౌంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కారిడార్ & ఫ్లాట్ నెం. 403, **ఉత్తరం :** కారిడార్ & ఫ్లాట్ నెం. 401.

ఆస్తి 8 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, డి.నెం. 520/బి1 వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. **హద్దులు : తూర్పు :** శౌంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి – 84.5 అ॥, **దక్షిణం :** జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ – 67 అ॥, **పడమర :** లంకపల్లి జ్యోతి ఇల్లు – 84 అ॥ 5 అంగుళాలు, **ఉత్తరం :** బజారు – 68 అ॥. **షెడ్యూల్ – బి :** గుంటూరు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7–215/5, డి.నెం. 520/బి1 వద్ద పైన తెలిపిన షెడ్యూల్–ఎ ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 403కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శౌంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. **హద్దులు : తూర్పు :** కారిడార్ & ఫ్లాట్ నెం. 402, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** కారిడార్ & ఫ్లాట్ నెం. 404.

ఆస్తి 9 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ, పిడుగురాళ్ళ మండలం, డి.నెం. 520/బి1 వద్ద 7వ బ్లాక్ నివాస ప్రాంతానికి చెందిన 633.11 చ॥గ॥ల ఆస్తి. **హద్దులు : తూర్పు :** శౌంఠినేని నవీన్ చౌదరి గారి ఆస్తి – 84.5 అ॥, **దక్షిణం :** జయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ – 67 అ॥, **పడమర :** లంకపల్లి జ్యోతి ఇల్లు – 84 అ॥ 5 అంగుళాలు, **ఉత్తరం :** బజారు – 68 అ॥. **షెడ్యూల్ – బి :** ఎ.పి., గుంటూరు, పిడుగురాళ్ళ మండలం, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, డోర్ నెం. 7–215/5, డి.నెం. 520/బి1 వద్ద పైన తెలిపిన షెడ్యూల్–ఎ ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 31.65 చ॥గ॥లు విస్తీర్ణంలోని స్థలంతో పాటు మొత్తం ఆస్తిలోని నిర్మించిన "నాని ప్యారడైజ్" అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తులో 1143 చ॥అ॥ల ప్లింత్ మరియు కామన్ ఏరియాతో ఫ్లాట్ నెం. 404కి చెందిన నివాస ఫ్లాట్ శ్రీ శౌంఠినేని నవీన్ చౌదరి మరియు యార్లగడ్డ నవీన్‌కుమార్ గార్లకు చెందినది. **హద్దులు : తూర్పు :** కారిడార్ & ఫ్లాట్ నెం. 401, **దక్షిణం :** కారిడార్ & ఫ్లాట్ నెం. 403, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

ఆస్తి 10 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, తెనాలి ఎస్ఆర్ఓ, తెనాలి మున్సిపాలిటీ పరిధి, డి.నెం. 501/1, తెనాలి రెవిన్యూ గ్రామం వద్ద 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన "శ్రీనివాసం హిల్స్" అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు మొత్తం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెంబర్లు 9 & 7 కి చెందిన స్థలము – 183.6 అ॥, **దక్షిణం :** వేమూరి శేషగిరిరావు గారి స్థలము – 230 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 13కి చెందిన స్థలము – 183.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు గల రోడ్డు – 230 అ॥.

షెడ్యూల్–బి : పైన తెలిపిన ఎ–షెడ్యూల్ ఆస్తి 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 45.43 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'శ్రీనివాసం హిల్స్' (ఎ–షెడ్యూల్) నందు ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 201 (బ్లాక్ 2) కి చెందిన ప్లింత్ ఏరియా 1010 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి, దానికి చెందిన ఈజ్‌మెంట్ హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ (ఎ–షెడ్యూల్) నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా తో సహా. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, మెట్లు & కామన్ కారిడార్

ఆస్తి 11 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, తెనాలి ఎస్ఆర్ఓ, తెనాలి మున్సిపాలిటీ పరిధి, డి.నెం. 501/1, తెనాలి రెవిన్యూ గ్రామం వద్ద 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన "శ్రీనివాసం హిల్స్" అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు మొత్తం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 9 & 7 కి చెందిన స్థలము – 183.6 అ॥, **దక్షిణం :** వేమూరి శేషగిరిరావు గారి స్థలము – 230 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 13కి చెందిన స్థలము – 183.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు గల రోడ్డు – 230 అ॥.

షెడ్యూల్–బి : పైన తెలిపిన ఎ–షెడ్యూల్ ఆస్తి 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 45.43 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'శ్రీనివాసం హిల్స్' (ఎ–షెడ్యూల్) నందు ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 202 (బ్లాక్ 2) కి చెందిన ప్లింత్ ఏరియా 1012 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి, దానికి చెందిన ఈజ్‌మెంట్ హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ (ఎ–షెడ్యూల్) నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా తో సహా శ్రీ రవి భగత్‌దత్ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము & మెట్లు

ఆస్తి 12 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, తెనాలి ఎస్ఆర్ఓ, తెనాలి మున్సిపాలిటీ పరిధి, డి.నెం. 501/1, తెనాలి రెవిన్యూ గ్రామం వద్ద 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన "శ్రీనివాసం హిల్స్" అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు మొత్తం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 9 & 7 కి చెందిన స్థలము – 183.6 అ॥, **దక్షిణం :** వేమూరి శేషగిరిరావు గారి స్థలము – 230 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 13కి చెందిన స్థలము – 183.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు గల రోడ్డు – 230 అ॥.

షెడ్యూల్–బి : పైన తెలిపిన ఎ–షెడ్యూల్ ఆస్తి 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 45.43 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'శ్రీనివాసం హిల్స్' (ఎ–షెడ్యూల్) నందు రెండవ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 301 (బ్లాక్ 2) కి చెందిన ప్లింత్ ఏరియా 1010 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి, దానికి చెందిన ఈజ్‌మెంట్ హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ (ఎ–షెడ్యూల్) నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా తో సహా శ్రీ రవి భగత్‌దత్ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము & మెట్లు & కామన్ కారిడార్

ఆస్తి 13 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, తెనాలి ఎస్ఆర్ఓ, తెనాలి మున్సిపాలిటీ పరిధి, డి.నెం. 501/1, తెనాలి రెవిన్యూ గ్రామం వద్ద 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన "శ్రీనివాసం హిల్స్" అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు మొత్తం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 9 & 7 కి చెందిన స్థలము – 183.6 అ॥, **దక్షిణం :** వేమూరి శేషగిరిరావు గారి స్థలము – 230 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 13కి చెందిన స్థలము – 183.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు గల రోడ్డు – 230 అ॥.

షెడ్యూల్–బి : పైన తెలిపిన ఎ–షెడ్యూల్ ఆస్తి 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 45.43 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'శ్రీనివాసం హిల్స్' (ఎ–షెడ్యూల్) నందు మూడవ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 402 (బ్లాక్ 2) కి చెందిన ప్లింత్ ఏరియా 1012 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి, దానికి చెందిన ఈజ్‌మెంట్ హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ (ఎ–షెడ్యూల్) నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా తో సహా శ్రీ రవి భగత్‌దత్తు గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము & మెట్లు & కామన్ కారిడార్

ఆస్తి 14 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, తెనాలి ఎస్ఆర్ఓ, తెనాలి మున్సిపాలిటీ పరిధి, డి.నెం. 501/1, తెనాలి రెవిన్యూ గ్రామం వద్ద 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన "శ్రీనివాసం హిల్స్" అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు మొత్తం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 9 & 7 కి చెందిన స్థలము – 183.6 అ॥, **దక్షిణం :** వేమూరి శేషగిరిరావు గారి స్థలము – 230 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 13కి చెందిన స్థలము – 183.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు గల రోడ్డు – 230 అ॥. **షెడ్యూల్–బి :** పైన తెలిపిన ఎ–షెడ్యూల్ ఆస్తి 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 45.43 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'శ్రీనివాసం హిల్స్' (ఎ–షెడ్యూల్) నందు నాల్గవ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 508 (బ్లాక్ 2) కి చెందిన ప్లింత్ ఏరియా 1425 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి, దానికి చెందిన ఈజ్‌మెంట్ హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా తో సహా శ్రీ రవి భగత్‌దత్ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** కామన్ కారిడార్, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము

ఆస్తి 15 : షెడ్యూల్–ఎ : గుంటూరు జిల్లా, తెనాలి ఎస్ఆర్ఓ, తెనాలి మున్సిపాలిటీ పరిధి, డి.నెం. 501/1, తెనాలి రెవిన్యూ గ్రామం వద్ద 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి నిర్మించిన "శ్రీనివాసం హిల్స్" అపార్ట్‌మెంట్ నందు స్టిల్ట్, గ్రౌండ్, ఫస్ట్, రెండవ, మూడవ మరియు నాల్గవ అంతస్తులు మొత్తం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 9 & 7 కి చెందిన స్థలము – 183.6 అ॥, **దక్షిణం :** వేమూరి శేషగిరిరావు గారి స్థలము – 230 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 13కి చెందిన స్థలము – 183.6 అ॥, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు గల రోడ్డు – 230 అ॥.

షెడ్యూల్–బి : పైన తెలిపిన ఎ–షెడ్యూల్ ఆస్తి 4689.44 చ॥గ॥ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 45.43 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన 'శ్రీనివాసం హిల్స్' (ఎ–షెడ్యూల్) నందు నాల్గవ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 512 (బ్లాక్ 2) కి చెందిన ప్లింత్ ఏరియా 1054 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి, దానికి చెందిన ఈజ్‌మెంట్ హక్కులు మరియు స్టిల్ట్ ఫ్లోర్ (ఎ–షెడ్యూల్) నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా తో సహా శ్రీ రావి భగత్‌దత్ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, మెట్లు మరియు కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము

ఆస్తి 16 : శ్రీ శౌంఠినేని వెంకటేశ్వరరావు & చింతలపూడి పూర్ణచంద్రరావు గారి పేరిట ఎపి, గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ, శ్రీ గంగా మహల్ థియేటర్, డోర్ నెం. 7–301, డి.నెం. 416/ఎ వద్ద 2072.83 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ కమర్షియల్ భూమి మరియు బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** బెల్లంకొండ రమణమ్మ మరియు ఇతరులు – 160 అ॥, **దక్షిణం :** 25 లింకుల వెడల్పు రోడ్డు – 118.8 అ॥, **పడమర :** ఇర్రి కృష్ణమూర్తి మరియు ఇతరులకు చెందిన ఇల్లులు – 158 అ॥, **ఉత్తరం :** మున్సిపల్ బజారు – 116 అ॥. కో–ఆర్డినేట్స్ : 16.480281, 79.892440. డాక్యుమెంట్ నెం. 3084/2012, తేది : 25–04–2012

ఆస్తి 18 : పిడుగురాళ్ళ – 522413, జయలక్ష్మి థియేటర్ వెనుక, రెవిన్యూ వార్డు నెం. 7, పాత అసిస్‌మెంట్ నెం. 3318, ప్రజెంట్ అసిస్‌మెంట్ నెం. 1132001847, డి.నెం. 7–213/ఎ, డి.నెం. 416/ఎ వద్ద 275.30 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి మరియు బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** ఉడుతా ఉమామహేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** ఎ. గురువులు & సిహెచ్ మల్లేశ్వరి గార్ల ఆస్తి, **పడమర :** వి వెంకట సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** బజారు, కో–ఆర్డినేట్స్ : 16.480751, 79.891842. డాక్యుమెంట్ నెం. 4536/1998, తేది : 07–11–1998, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ.

ఆస్తి 19 : సిహెచ్. పూర్ణచంద్రరావు, సిహెచ్ మంగమ్మ, వై. శ్రీదేవి, జి. రాజేశ్వరి గార్ల పేరిట గుంటూరు – 522413, పిడుగురాళ్ళ, గ్యాస్ ఆఫీస్ రోడ్డు, డి.నెం. 7–294 వద్ద 428.74 చ॥గ॥లు (వాల్యూషన్ కొరకు 375.41 చ॥గ॥లు మాత్రమే పరిగణలోకి తీసుకోబడును) విస్తీర్ణంలోని స్థలము అందలి నివాస ఇల్లు అందలి గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్స్. **హద్దులు : తూర్పు :** 7 లింకుల వెడల్పు బజారు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** రవిపాటి వెంకటేశ్వర్లు గారి ఆస్తి, **ఉత్తరం :** పోట్ల పద్మావతి గారి ఆస్తి. కో–ఆర్డినేట్స్ : 16.480523, 79.893472, డాక్యుమెంట్ నెం. 1317/2007, తేది : 03–04–2007, పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ.

తేది : 15-04-2025
ప్రదేశం : విజయవాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



మహారాష్ట్రలో ఐద్వా సామాజిక న్యాయ జాతాలు

దాదర్ : మహారాష్ట్రలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన సామాజిక న్యాయజాతా ప్రారంభమైంది. దాదర్‌లో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నివాసం రాజ్‌గృహలో ఈ జాతాను ఆయన మనుమరాలు రమాబాయి తెల్తుంబ్డే గురువారం ప్రారంభించారు. ముంబై, థానే-పాల్ఘర్, పూణే, రాయ్‌గడ్ జిల్లాలకు చెందిన వందలాది మంది మహిళా కార్యకర్తలు ఈ జాతాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ తెల్తుంబ్డే, ఐద్వా ప్రధాన కార్యదర్శి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు మరియం ధావలే మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.

నాగ్‌పూర్ దీక్షాభూమిలోనూ జాతా ప్రారంభం

డాక్టర్ అంబేద్కర్ లక్షలాది మంది అనుచరులతో కలిసి బౌద్ధమతాన్ని స్వీకరించిన చారిత్రాత్మక ప్రదేశమైన విదర్భలోని నాగ్‌పూర్ దీక్షా భూమిలో ఐద్వా ఆధ్వర్యాన మరో జాతా బుధవారం ప్రారంభమైంది. ఈ జాతాను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక కార్యకర్త 90 ఏళ్ల లీలతాయి చిటాలే ప్రారంభించారు. మహారాష్ట్రలోని వివిధ జిల్లాల మీదుగా సాగే ఈ జాతాల జయప్రదం కోసం ఐద్వా మహారాష్ట్ర కమిటీ 20 వేలకు పైగా కరపత్రాలను పంపిణీ చేసింది.

తీవ్ర పేదరికం నుంచి 50వేల కుటుంబాలకు విముక్తి

- నవంబర్ నాటికి మిగిలిన వారినీ బయటకు తీసుకొస్తాం
- కేరళ సిఎం పినరయి విజయన్
- కార్పొరేట్లను బతిమాలకుండా రాష్ట్రప్రభుత్వమే చర్యలు

తిరువనంతపురం: తీవ్ర పేదరికంలో ఉన్న వారందరినీ ఉద్ధరించాలంటూ కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న వారు కార్పొరేట్లను, ధనికులను వేడుకుంటుండగా.. కేరళలో రాష్ట్రప్రభుత్వమే అందుకు నడుంకట్టింది. ఈ నెల 15 నాటికి తీవ్రమైన పేదరికంలో ఉన్నట్లు గుర్తించిన వారిలో 78.74 శాతం మంది అంటే 50,401 కుటుంబాలకు తీవ్రమైన పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి తీవ్రమైన పేదరికంలో ఉన్నవారందరినీ బయటకు తీసుకురావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రయత్నాలను కేంద్రీకరించామన్నారు. వారిలో చాలా మందికి స్థిరమైన ఆదాయ వనరులు లేవని, సురక్షితమైన నివాసాలు లేవని చెప్పారు. అవి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తొలుత ఆదాయం లేని 5,350 కుటుంబాలను గుర్తించామన్నారు. 4,359 కుటుంబాలకు ఇప్పటికే కుటుంబశ్రీ ఉజ్జీవనం, స్థానిక స్వపరిపాలనా సంస్థలు, వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయంతో జీవనోపాధి అవకాశాలు కల్పించామని, మరో 13 కుటుంబాలకు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



మాట్లాడుతున్న పినరయి విజయన్

ఇళ్ల నిర్మాణం

ఇల్లు లేని 3,143 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం పూర్తయింది. భూమి, ఇల్లు లేని 699 కుటుంబాలకు ఇళ్లను నిర్మించడం పూర్తయింది. అదనంగా, 4,049 ఇళ్లకు మరమ్మతులు నిర్వహించారు. 606 కుటుంబాలు తమ కోరిక మేరకు అద్దె ఇళ్లకు వెళ్లిపోయారు. భూమిలేని కుటుంబాలకు అండగా నిలిచేందుకు 'మనస్సోదితిరి మన్ను' క్యాంపెయిన్ ద్వారా 8.89 ఎకరాలను, రెవెన్యూశాఖ మరో 5.5 ఎకరాలను ఇప్పటికే గుర్తించింది. ఇవి భూమిలేని నిరుపేదలకు కేటాయించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆహారం, ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ

పేదరిక నిర్మూలన కార్యక్రమంలో ఆహారం, ఆరోగ్య సంరక్షణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర, స్థానిక స్వపరిపాలన సంస్థలు ఈ కార్యక్రమ విజయవంతానికి చర్యలు తీసుకుంటున్నాయి.

తీవ్ర పేదరికం లేని తొలి నియోజకవర్గంగా ధర్మదోం

సిఎం నియోజకవర్గమైన ధర్మదోం కేరళలో తీవ్ర పేదరికం లేని మొదటి అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించబడటం ఈ మిషన్‌లో ఒక మైలురాయి.

తొలిదశ విజయవంతం

నవంబర్ 2023లో ప్రారంభమైన తొలి దశలో... పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, అవసరమైన సేవలు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా 30,658 కుటుంబాలను (47.89%) తీవ్ర పేదరికం నుంచి కేరళ ప్రభుత్వం బయటకు తీసుకొచ్చింది. ఈ దశలో, 21,263 కుటుంబాలు కీలకమైన పత్రాలు, తక్షణ సహాయం కూడా పొందాయి. రెండోదశలో భాగంగా జీవనోపాధి కల్పన, గృహ స్థిరత్వం, దీర్ఘకాలిక సాధికారతకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే ఇప్పటివరకూ 50,401 కుటుంబాలకు తీవ్రమైన పేదరికం నుంచి విముక్తి కల్పించింది.

ఆ హంతకులను శిక్షించాలి

- ప్రేమ్ ప్రసాద్ కుటుంబానికి బృందా కరత్ పరామర్శ


బొకారో: బొకారో స్టీల్‌ప్లాంట్ వద్ద సిఐఎస్‌ఎఫ్ ఉక్కుపాదానికి బలైన ప్రేమ్‌ప్రసాద్ కుటుంబాన్ని సిపిఎం అగ్రనేత బృందా కరత్ పరామర్శించారు. ఘటనకు బాధ్యులైన హంతకులను శిక్షించే వరకూ ఉద్యమిస్తామని వారికి భరోసా ఇచ్చారు. స్థానభ్రంశం బాధితులైన యువ అప్రెంటిస్‌లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం బొకారో స్టీల్ ప్లాంట్ గేటు వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా.. సిఐఎస్‌ఎఫ్ బలగాలు వారిపై క్రూరంగా లాఠీచార్జి చేశాయి. ఈ ఘటనలో ప్రేమ్ ప్రసాద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా నవాది బ్లాక్ పరిధిలోని ధవతాండ్ గ్రామంలోని బాధిత కుటుంబాన్ని శుక్రవారం సిపిఎం సీనియర్ నేత బృందా కరత్, పార్టీ జార్ఖండ్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్ విప్లవ్, పార్టీ బొకారో జిల్లా కార్యదర్శి భగీరథ్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజ్ కుమార్ గోరాయ్, స్టీల్ మజ్దూర్ మోర్చాకు చెందిన బొకారో జిల్లా కమిటీతో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించింది. ప్రేమ్ ప్రసాద్ తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చింది. ప్రేమ్ ప్రసాద్ కుటుంబంలోని ఒకరికి బొకారో స్టీల్ ప్లాంట్‌లో శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం కల్పించాలని, అప్రెంటిస్‌ల శాశ్వత నియామకానికి హామీ ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బృందా కరత్

దిలీప్‌ఘోష్ విద్వేష వ్యాఖ్యలు

- హిందువులంతా ఆయుధాలుంచుకోవాలంటూ చేసిన వ్యాఖ్యలపై పలువురి ఆగ్రహం



కొల్‌కతా : బిజెపి నాయకుడు దిలీప్‌ఘోష్ విద్వేష వ్యాఖ్యల వీడియో వైరల్ కావడంతో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తర 24 పరగణాలలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ హిందువులు తమ ఆత్మరక్షణ కోసం ఆయుధాలను ఇంట్లో ఉంచుకోవాలని అన్నారు. తమ వ్యక్తిగత భద్రతను విస్మరించి టివిలు, రిఫ్రిజిరేటర్లు వంటి వినియోగ వస్తువుల కోసం ప్రజలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. పోలీసుల సహాయం ఎల్లప్పుడూ అందుబాట్లో ఉండకపోవచ్చునని, అందువల్ల పౌరులు తమను తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో దిలీప్ ఘోష్ చేసిన ఈ వ్యాఖ్యలు రెచ్చగొట్టేవిగా ఉన్నాయని పలు పార్టీలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించేలా బిజెపి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశాయి.

మీ దేశంలో మైనారిటీలపై దృష్టి పెట్టండి

- బంగ్లాదేశ్ వ్యాఖ్యలపై భారత్

న్యూఢిల్లీ : భారతదేశంలో మైనారిటీ ముస్లింల హక్కులను కాపాడాల్సిందిగా బంగ్లాదేశ్ తాత్కాలికనేత యూనస్ పత్రికా సలహాదారు కోరడంపై భారత్ శుక్రవారం దీటుగా స్పందించింది. ఇలాంటి అనవసరమైన, అవాంఛనీయమైన వ్యాఖ్యలు చేయడం కంటే ముందుగా వారి దేశంలోని మైనారిటీలు, వారి హక్కులపై దృష్టి పెట్టడం చాలా మంచిదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో నేరపూరితమైన కార్యకలాపాలు చోటు చేసుకోవడం, వాటికి పాల్పడిన వారు స్వేచ్ఛగా తిరుగుతున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై భారత్ ఆందోళనలు వ్యక్తం చేసినందున తాము కూడా అలానే చేస్తున్నామనే సాకుతో, మోసపూరితమైన ప్రయత్నాలకు బంగ్లాదేశ్ పాల్పడుతోందని భారత విదేశాంగ శాఖ విమర్శించింది. ఇలాంటి చర్యలు మానుకుని వారి దేశంలో విషయాలపై దృష్టి సారించాలని పేర్కొంది. ముర్షీదాబాద్ హింసాకాండలో బంగ్లాదేశ్ పౌరుల పాత్ర వుందన్న భారత్ వ్యాఖ్యలను యూనస్ పత్రికా కార్యదర్శి షఫకుల్ ఆలం తోసిపుచ్చారు. ముస్లింలపై దాడులను తాము ఖండిస్తున్నామని చెప్పారు. మైనారిటీల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బెంగాల్ ప్రభుత్వాన్ని కోరారు.



పురోగతి లేకపోతే మధ్యవర్తిత్వం నుండి వైదొలగుతాం

- రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రయత్నాలపై అమెరికా

పారిస్: రాబోయే రోజుల్లో ఎలాంటి పురోగతి లేని పక్షంలో రష్యా, ఉక్రెయిన్ శాంతి ఒప్పంద వ్యవహారంలో మధ్యవర్తిత్వం నుండి వైదొలిగేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిద్ధంగా ఉన్నారని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. శాంతి ఒప్పందం కోసం వారాలు, నెలలు వేచి చూడలేమని, త్వరగా దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి వుందని అన్నారు. రాబోయే కొన్ని వారాల్లో ఈ శాంతి ఒప్పందం సాధ్యమేనా? కాదా? అని తెల్చుకోవాల్సి వుందని చెప్పారు. శుక్రవారం పారిస్‌లో యూరప్, ఉక్రెయిన్ నేతలతో భేటీ అనంతరం రూబియో మీడియాతో మాట్లాడారు. ట్రంప్ ఈ మధ్యవర్తిత్వ అంశంపై చాలా పట్టుదలతో, దృఢంగా వ్యవహరించారని, ఇందుకోసం చాలా సమయాన్ని వెచ్చించారని, అయినా ఇంకా అది ఒక కొలిక్కి రాలేదని అన్నారు. ఉక్రెయిన్‌తో అమెరికా చర్చలలో కొంత పురోగతి సాధించినట్లు ఇంతకుముందు సంకేతాలు వెలువడిన సంగతి తెలిసిందే. అసలు ఇది సాధ్యమవుతుందా లేదా అనే అంశంపై నిర్ణయించాల్సిన సమయం ఆసన్నమైందని రూబియో విలేకర్లతో వ్యాఖ్యానించారు.

ఇజ్రాయిల్‌కు మిలటరీ సామాన్లు తీసుకెళ్లే ఓడను బహిష్కరించండి

- మొరాకో లేబర్ యూనియన్ పిలుపు

రబట్ : ఇజ్రాయిల్‌కు మిలటరీ సామాగ్రిని తీసుకెళుతున్న ఓడను బహిష్కరించాల్సిందిగా కసబ్లాంకా ఓడరేవులోని కార్మికులు, నిర్వహణా కంపెనీలకు మొరాకో కార్మిక సంఘం పిలుపునిచ్చింది. మొరాకో లేబర్ యూనియన్‌కు అనుబంధంగా వున్న ఓడరేవు కార్మికుల సంఘం శుక్రవారం ఈ పిలుపునిచ్చింది. శుక్రవారం ఇక్కడకు చేరుకున్న మెరెస్క్ నౌక నుండి ఈ మిలటరీ సామాగ్రి అంతా ఈ నెల 20, 22 తేదీల్లో ఇజ్రాయిల్‌కు చేరనుంది. గాజాలో ఇజ్రాయిల్ మారణకాండను నిరసిస్తూ ఈ బహిష్కరణకు పిలుపునిచ్చినట్లు యూనియన్ తెలిపింది. ఓడకు సంబంధిం చి అన్‌లోడింగ్ లేదా సర్వీసింగ్ కార్యకలాపాలకు దూరంగా వుండాలని కోరింది. అతిపెద్దదైన మొరాకో ఇండస్ట్రియల్ పోర్ట్ కాంప్లెక్స్‌లోని టానిగర్ మెడ్ వద్ద లేదా కసబ్లాంకా వద్ద ఈ ఓడను ఆపవద్దని అధికా రులను కోరింది.

ఈ నౌకలో యుద్ధ విమానాల పరికరాలు రవాణా అవుతున్నాయని బ్రిటన్ రిపోర్ట్ ఈ నెల 4న పేర్కొంది. ఎఫ్-35 విమానాల విడిభాగాలు కూడా వున్నాయని తెలిపింది. అమెరికాలోని టెక్సాస్ రాజధాని హ్యూస్టన్‌లో ఈ సామాగ్రి అంతా లోడ్ అయింది, మొరాకోలో అన్‌లోడ్ అయ్యాక విడిభాగాలన్నింటిని అక్కడ నుండి రవాణా చేస్తారు.




ఇజ్రాయిల్ దాడుల్లో 17 మంది మృతి

- మృతుల్లో చిన్నారులు, గర్భిణి
- గాజాపై కొనసాగుతున్న అమానుష దాడులు

గాజా : గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతునే వున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున గాజాపై జరిగిన వైమానిక దాడుల్లో పిల్లలతో సహా 17 మంది మరణించారు. జబాలియా పట్టణంలోని శరణార్థి శిబిరంలో 10మంది మరణించారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. వారిలో ఎనిమిదిమంది ఒకే కుటుంబానికి చెం దిన వారని, మృతదేహాలను స్వాధీనం చేసుకున్న ఇండోనేషియా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. దక్షిణ గాజా నగరమైన ఖాన్ యూనిస్‌లో ఏడుగురు మరణించారని, వారిలో ఒక గర్భిణి కూడా ఉన్నారని ఆ వర్గాలు తెలిపాయి.

జెరూసలెంలో అమెరికా నూతన రాయబారి పర్యటన

ఇజ్రాయిల్‌కు అమెరికా నూతన రాయబారి మైక్ హకబీ శుక్రవారం మొదటిసారి బహిరంగంగా కనిపించారు. పాత జెరూసలెం నగరంలోని అత్యంత పవిత్రమైన యూదు ప్రార్థనా స్థలం వెస్ట్రన్ వాల్‌ను సందర్శించారు. ప్రార్థనా మందిరం గోడలో ఒక కాగితాన్ని ఉంచారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ దానిపై చేతితో రాశారని చెప్పారు. జెరూసలెంలో శాంతి కోసం ప్రార్థించాలని ట్రంప్ కోరారని హకబీ తెలిపారు. హమాస్ ఆధీనంలోని మిగిలిన బందీలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని హకబీ మీడియాకు వివరించారు.



మస్క్‌తో మాట్లాడా !

- సాంకేతిక సహకారంపై చర్చించా : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : సాంకేతికత, ఆవిష్కరణల రంగంలో సహకారానికి గల అవకాశాలపై డోజ్ అధినేత ఎలన్ మస్క్‌తో చర్చించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో వాషింగ్టన్‌లో తాము కలిసినప్పటి అంశాలతో పాటూ వివిధ అంశాలపై సవివరమైన చర్చలు జరిపామని ఆయన శుక్రవారం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మస్క్‌తో మాట్లాడింది ఎప్పుడనేది మోడీ ప్రస్తావించలేదు. ట్రంప్ ప్రభుత్వంలో డోజ్ అధిపతిగా వున్న మస్క్ ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడంపై ప్రధానంగా దృష్టి పెడుతూ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఫిబ్రవరిలో అమెరికాలో పర్యటించినప్పుడు మోడీ, మస్క్‌తో సమావేశమయ్యారు.

మేలో అంతరిక్షయానానికి శుభాన్షు శుక్లా సిద్ధం



న్యూఢిల్లీ : భారత వ్యోమగ్యామి శుభాన్షు శుక్లా మేలో అంతరిక్షయానం చేయనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ శుక్రవారం ప్రకటించారు. 40 ఏళ్ల క్రితం రాకేష్ శర్మ అంతరిక్షయానం చేసిన తరువాత భారత్ నుంచి ఒక వ్యోమగామి మళ్లీ అంతరిక్షంలోకి వెళ్లడం ఇదే మొదటిసారి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), అంతరిక్ష విభాగం కార్యక్రమాలపై సమీక్ష తరువాత మంత్రి ఢిల్లీలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా వచ్చే నెలలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి శుభాన్షు శుక్లా వెళ్లనున్నట్లు చెప్పారు. 'గ్రూపు కెప్టెన్ శుక్లా విమానానికంటే చాలా ఎక్కువగా ప్రయాణం చేయనున్నారు. ఇది అంతరిక్ష పరిశోధన కొత్త యుగంలోకి భారతదేశం ధైర్యంగా అడుగుపెడుతుందనడానికి సంకేతం' అని మంత్రి తెలిపారు. ఇస్రో హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ ప్రోగ్రామ్ కింద శుక్లాను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆక్సియం-4 మిషన్‌లో శుక్లా ప్రయాణం అంతరిక్ష ప్రయాణ కార్యకలాపాలు, ప్రయోగ ప్రోటోకాల్‌లు, మైక్రో గ్రావిటీ అనుసరణ, అత్యవసర సంసిద్ధతలో భారత్‌కు కీలకమైన అనుభవాన్ని అందిస్తుందని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ భవిష్యత్‌లో నిర్వహించనున్న స్పేస్ మిషన్లపై ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. నాసాతో ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేసిన నైసర్ ఉపగ్రహాన్ని జూన్‌లో జిఎస్‌ఎల్‌వి మార్క్ 2 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నారు. జులైలో అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 అనే ఉపగ్రహాలను ఇస్రో తన ఎల్‌విఎం-3 రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనుంది.

కృష్ణాజలాల వివాదం జూన్ 23న సుప్రీంలో విచారణ

- మే 7,8,9 తేదీల్లో ట్రిబ్యునల్ ముందుకు
- రాష్ట్ర పిటిషన్లపై వరుస విచారణలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణా జలాల వివాదంలో రాష్ట్రం దాఖలు చేసిన కేసుల విచారణ త్వరలో జరగనుంది. ప్రస్తుతం బ్రిజేష్ ట్రిబ్యునల్ సభ్యులు తెలంగాణా వాదనలు వింటున్నారు. త్వరలో రాష్ట్రం తరుపున వాదనలు ప్రారంభంకానున్నాయి. మరోవైపు రాష్ట్ర సుప్రీం కోర్టులో కృష్ణా జలాల పంపకానికి సంబంధించి పలు కేసులను రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో 811 టిఎంసిల నీటి కేటాయింపుల అంశంపై బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్రం కోరుతోంది. ఈ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంపిలు, తెలంగాణాకు 299 టిఎంసిల నీటిని పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన దాఖలు చేసిన కేసుకు సుప్రీంకోర్టు 1230వ నెంబర్‌ను కేటాయించింది. ఆ కేసు జూన్ 23న విచారణకు రానుంది. ఈ కేసులో ఇప్పటికే ముకుల్ రోహిత్గీ, జయదీప్ గుప్తా, ఉమాపతి, ఎపి ఎజి తదితరులు వాదనలు వినిపిస్తున్నారు. మే నెలలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అదనంగా మరో ముగ్గురు న్యాయవాదులను నియమించాల్సి ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. త్వరలో నియామకాలు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాల్సి వచ్చినప్పుడు తాము వాదనలు వినిపిస్తామని చెప్పారు. దీనిపై ఇప్పటికే 666 నెంబరుతో కేసు నడుస్తోందని పేర్కొన్నారు. ఈ కేసు మే 7, 8, 9 తేదీల్లో విచారణ జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరిపారని, వాటి ప్రకారం నీటిని వాడుకోవాల్సి ఉందని వివరించారు. విభజన సమయంలోనూ 66:34 రేషియోలో కేటాయింపులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే విద్యుత్ ప్రాజెక్టులన్నీ తెలంగాణా పరిధిలో ఉండటంతో 50 : 50 పద్ధతిని ముందుకు తెచ్చారని, దీన్ని రాష్ట్రం అంగీకరించడం లేదని వివరించారు. కొన్ని సందర్భాల్లో విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని విడుదల చేస్తున్నారని, దీనిపైనా తాము ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన అంశం అనేది రాజకీయమైందని, జలాల వివాదం వల్ల జరగలేదనే అంశాన్ని తాము సుప్రీం కోర్టుకూ తెలిపామని అధికారులు స్పష్టం చేశారు. క్యాచ్‌మెంట్ తమకు ఉందని తెలంగాణా చెబుతున్నా, నీటి కేటాయింపుల సమయంలో అన్నిటినీ పరిగణనలోకి తీసుకునే ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరిపారనే విషయాన్ని తాము న్యాయస్థానం ముందుంచామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్రిజేష్ ట్రిబ్యునల్ విచారణ జూన్‌తో ముగియనుంది. అదే సమయంలో సుప్రీం కోర్టులోనూ కేసు విచారణకు రానుంది. ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పు ఏదైనా సుప్రీం కోర్టులో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే న్యాయవాదులను ప్రభుత్వం నియమిస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణా మాత్రం జలాల పున:పంపిణీ అంశాన్ని కూడా ముందుకు తెచ్చింది. దీనిపై రాష్ట్రం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ట్రిబ్యునల్‌కు వాదనలు వినిపిస్తున్నామని, పిటీషన్ కూడా దాఖలు చేశామనీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, తక్కువ నీరు ఉన్నప్పుడు ఎలా వినియో టగించుకోవాలనే అంశంపై విచారణ జరుగుతోంది. అలాగే అంతరాష్ట్ర జలవి టవాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం కృష్ణాజలాల్లో ఎవరివాటా ఎంత అన్నది తేల్చేపని కూడా బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పగిస్తూ కేంద్రం 2023లోనే టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ విడుదల చేసింది. అయితే ఈ రెండిటినీ కలిపి వినాలని తెలంగాణా కోరుతోంది. ఎపి మాత్రం విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా గతం టలో కేటాయించిన అంశాలపైనే వాదనలు వినాలని కోరుతోంది. కేంద్రం 2023లో ఇచ్చిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌పై సుప్రీం కోర్టులో కేసు దాఖలు చేశామనీ పేర్కొంటది. ఈ నేపథ్యంలో 89 ప్రకారం విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

ఎస్‌సి వర్గీకరణ నియమ నిబంధనలు జారీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి వర్గీకరణపై ఉపకులాలకు వర్తించే రిజర్వేషన్ల వివరాలు, నియమ నిబంధనలు, మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఎస్‌సి వర్గీకరణకు సంబంధించి గెజిట్‌ను గురువారం జారీ చేసిన విషయం విధితమే. తాజాగా ఎస్‌సి ఉపకులాల వర్గీకరణ ప్రకారం అమలు చేసే రిజర్వేషన్‌ల నియమ నిబంధనలు, మార్గదర్శకాలను స్పష్టం చేసింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. మొదటి గ్రూపులో 12 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని తెలిపారు. రెండవ గ్రూపులో 18 ఉపకులాకు 6.5 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని, మూడవ గ్రూపులో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తించనున్నట్లు తెలిపారు.

ఎస్‌సి వర్గీకరణ కింద మొత్తం 15 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. మొత్తం 200 రోస్టర్ పాయింట్లను అమలు చేయాలని, గ్రూపుల వారీ ఏ గ్రూపుకు ఏ రోస్టర్ పాయింట్లు అమలు చేయాలనే విషయంలో స్పష్టత ఇచ్చింది. ఈ మూడు కేటగిరిలలో మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపింది. ఒకవేళ అర్హులు లేకుంటే తదుపరి నోటిఫికేషన్‌కు ఖాళీలను బదలాయిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

గతం మరిచారా మోడీజీ !

(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంను ఆశ్రయించాల్సి వచ్చింది. చారిత్రక తీర్పును సాధించుకోవాల్సి వచ్చింది." అని అన్నారు. కేవలం తమిళనాడు ప్రజలే కాదు, డిఎంకె సాగించిన పోరాటాల గురించి దేశంలోని మిగిలిన వారందరికీ కూడా తెలుసునని స్టాలిన్ చెప్పారు. "ఇది వాస్తవం అయినప్పుడు తమ దారి నుండి పక్కకు మళ్లిన వారు మేం దారి మళ్ళించామని అనాల్సిన అవసరం లేదు. గౌరవనీయులైన హోం మంత్రి అమిత్ షా గారూ.... నీట్ పరిధి నుండి తమిళనాడును మినహాయిస్తామని మీరు చెప్పగలరా? హిందీని రుద్దబోమని హామీ ఇవ్వగలరా? ఇప్పటివరకు తమిళనాడుకు ఎన్ని నిధులు మంజూరు చేశారో చెప్పగలరా? నియోజకవర్గాలు పునర్విభజన తర్వాత తమిళనాడులో సీట్ల సంఖ్య తగ్గదని మీరు వాగ్దానం చేయగలరా? మేం దృష్టి మరల్చడం కోసం అడిగితే, మీరెందుకు ఈ అంశాలపై తమిళనాడు ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వడం లేదు." అని స్టాలిన్ నిలదీశారు. రూ.1166 కోట్ల వ్యయంతో తిరువల్లూర్ జిల్లాలో పూర్తయిన 6700కు పైగా ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. మరో 7,300కి పైగా కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. 2.02 లక్షలమందికి పైగా లబ్ధిదారులకు సంక్షేమ చర్యలను చేపట్టారు.

ఒడిదుడుకుల్లో ఆహార పంటలు

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యాల కనిష్ట ఉత్పత్తి 2023-24లో 143.31 లక్షల టన్నులొచ్చాయి. రెండవ కనిష్ట ఉత్పత్తి 2015-16లో 143.78 లక్షల టన్నులొచ్చాయి. కానీ ఆ సంవత్సరం 103.40 లక్షల ఎకరాల్లో సేద్యం జరిగింది. అతి తక్కువ ఉత్పత్తి నమోదైన 2023-24లో 83.10 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ తారతమ్యం ఉత్పాదకతలో క్షీణత వలన ఏర్పడింది. ఎపి ప్రభుత్వం 2024-25కు మూడవ ముందస్తు అంచనాలు రూపొందించగా ఆహార ధాన్యాల సాగు 92.90 లక్షల ఎకరాలని, ఉత్పత్తి 159.20 లక్షల టన్నులని పేర్కొంది. తుది అంచనాలొచ్చేసరికి ఇంకా తగ్గినా ఆశ్చర్యం లేదు. అంతకు ముందు రెండేళ్లు మినహా తతిమ్మా సంవత్సరాల్లో సాగు కోటి ఎకరాలు దాటింది. ఈ మూడేళ్లల్లో ఆ పరిస్థితి లేదు. ముందటి రెండేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది పెద్దగా పుంజుకున్నదేమీ లేదు.

వరిదీ అదే దారి

నవ్యాంధ్రలో వరి గరిష్టంగా 2020-21లో 63.80 లక్షల ఎకరాల్లో సాగైంది. అతితక్కువగా 2023-24లో 48.02 లక్షల ఎకరాలు నమోదైంది. కనిష్టం, గరిష్టం మధ్య వ్యత్యాసం 15 లక్షల ఎకరాలు. వరి ధాన్యం ఉత్పత్తి అత్యధికంగా 2019-20లో 137.10 లక్షల టన్నులు లభించాయి. ఆ ఏడాది సాగు 58.90 లక్షల ఎకరాలు. వరి ధాన్యం ఉత్పత్తి కనిష్టంగా 2015-16లో 112.33 లక్షల టన్నులొచ్చాయి. అప్పుడు వరి సాగు 54.02 లక్షల ఎకరాలు. వరి కనిష్ట సాగు 48.02 లక్షల ఎకరాలైతే ఆ ఏడాది దిగుబడి 112.67 లక్షల టన్నులొచ్చింది. ఇది ఈ పదకొండేళ్లల్లో రెండవ కనిష్ట ఉత్పత్తి. ఆరు లక్షల ఎకరాలు అదనంగా సాగైనప్పటికీ 2015-15లో కనిష్ట ఉత్పత్తి వచ్చింది.

విపత్తులు, సర్కారీ నిరాదరణ

కరువు, తుపాన్లు, అకాల వర్షాలు వచ్చిన ప్రతిసారీ ఆహారధాన్యాల సాగు, దిగుబడి తగ్గుతున్నాయన్న వాదన పాక్షికమే. కాలం బాగున్నప్పుడు, ప్రాజెక్టుల్లో నీరున్న సందర్భాల్లో, భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నప్పుడూ కూడా ఆహారధాన్యాల సాగు తగ్గింది. రబీలో వరి సాగును ప్రభుత్వాలు నియంత్రించాయి. ఆధునీకరణ, మరమ్మతుల పేరిట కాల్వలకు నీరివ్వలేదు. అమాంతం పంటల ధరలు పతనమవడం, సకాలంలో తగిన విధంగా ప్రభుత్వ జోక్యం లేకపోవడం, మార్కెట్ మాయాజాలం, వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడం ఆహార ధాన్యాల అస్థిరతకు కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూర్టీ మిషన్, పప్పుధాన్యాల ప్రోత్సాహకం.. ఇటువంటి పథకాలు ఆహార పంటలు పండించే రైతులకు అక్కరకు రావట్లేదు.


విద్యార్థులకు బోధిస్తున్న శ్రీనివాస మాస్టారు

వేసవి సెలవులు వచ్చాయోచ్!

పరీక్షలు అన్నీ అయ్యాయి
వేసవి సెలవలు వచ్చాయి
అందరం కలిసి పోదాము
మామ్మ ఊరికి వెళదాము
మామ్మ, తాతను చూద్దాము!
కబుర్లు, కథలు విందాము!

మామిడి పండు రుచిగుంది
తాటి ముంజలో నీరు ఉంది
చక్కగా తాగుదాం రా రండి
ఈత కాయలను చూడండి
తింటే చక్కని రుచి అండి



పాడుపు కథలు నేర్చుకుందాము
హాయిగా సెలవులు గడుపుదాము


ఎండ బారిన పడొద్దు
వడదెబ్బకు గురి కావొద్దు
నీడ పట్టునే ఉందాము
బొమ్మలు చక్కగా గీద్దాము
కథలన్నీ చదువుకుందాము

ఫోను పట్టుకుని ఉండొద్దు
వీడియో గేములు ఆడొద్దు
టీవీ చూస్తూ గడపొద్దు
అమ్మ చెప్పింది విందాము

– ఏడుకొండలు
కళ్ళేపల్లి,
మచిలీపట్నం,
9490832338.

సరి చేయండి


పిల్లలూ ఇక్కడ కొన్ని పండ్లు, వాటికెదురుగా గజిబిజిగా కొన్ని అక్షరాలు ఇచ్చాం. వాటిని సరైన క్రమంలో రాస్తే ఆ పండ్ల పేర్లు వస్తాయి. ట్రై చేయండి మరి..



e p ar	
o t a mo o	
a m g o n	
t o p ao t	
twelo arnem	
o i n n o	
apine lplep	
n t o cu co	

నేను గీసిన బొమ్మ





ఎన్. ప్రియాంక,
9వ తరగతి,
జెడ్‌పిహెచ్‌ఎస్
నిజాంపేట,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

భావి శాస్త్రవేత్తలే లక్ష్యంగా..

పిల్లల్లో శాస్త్రవిజ్ఞానం పెంపొందించడం మెరుగైన సమాజ నిర్మాణానికి చాలా అవసరం. సైన్సు పాఠాలు పుస్తకాల్లో చెప్పడమే కాదు, ప్రయోగాత్మకంగా చేయించడం ప్రతి సైన్సు ఉపాధ్యాయుల కర్తవ్యం. అయితే ఎంతమందికి అంత వెసలుబాటు ఉంటుంది. అసలు 'ఆ ప్రయోగాలు చేయించే పరికరాలు, అందుకవసరమైన వసతి ఎన్ని స్కూళ్లల్లో ఏర్పాటైంది' అని చెప్పడం కాస్త కష్టమే. ఈ లోటు తీర్చేలా కాకినాడ కేంద్రంగా ఎసిటి సైన్స్ సెంటర్ పనిచేస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు స్కూలు విద్యార్థులు అక్కడ ఎన్నో సైన్సు పాఠాలు స్వయంగా ప్రయోగాలు చేస్తూ నేర్చుకుంటున్నారు.



సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంచాలన్న ఆకాంక్ష మెండుగా ఉన్న వ్యక్తి అల్లంరాజు రామశాస్త్రి. హైద్రాబాదు వాసి అయిన రామశాస్త్రి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ఆయన పేరుమీద ఏర్పాటైందే 'అల్లం రాజు చారిటబుల్ ట్రస్ట్'. ట్రస్టు అందించిన విరాళాల ద్వారా ఎన్జీవో క్రియా ఎసిటి సైన్సు సెంటర్‌ని నిర్వహిస్తున్నారు.

ఈ సైన్సు సెంటర్ గురించి మరిన్ని విషయాలు తెలుసుకునేముందు దీని రూపకర్త బుద్ధా శ్రీనివాస్ గురించి తప్పక తెలుసుకోవాలి. సైన్స్ ఉపాధ్యాయుడుగా ఆయన విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను బోధించేవారు. అంతటితో ఆ మాస్టారి తృష్ణ తీరలేదు. ఇతర స్కూళ్లకి వెళ్లి మరీ ప్రయోగాలతో సైన్సు పాఠాలు బోధించేవారు. విద్యార్థులను శాస్త్రీయ పథంలో నడిపించాలన్న ఈ మాస్టారి ఆకాంక్ష తీరేలా ప్రభుత్వ అధికారులే స్వయంగా ఈ సైన్సు సెంటర్ నిర్వహణను ఆయనకు అప్పగించారు. 365 రోజులూ సెంటర్ నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థులకు మాస్టారు పాఠాలు చెబుతున్నారు.

2023 అక్టోబర్ 20న ప్రారంభమైన ఈ సైన్స్ సెంటర్‌లో ఇప్పటివరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు 15 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. పాఠ్యాంశాలలోని భౌతిక, రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించిన అనేక ప్రయోగాలు నేర్చుకున్నారు. 'సైన్స్‌ని పుస్తకాలలో చూసి బట్టీ పట్టకుండా ప్రయోగాలతో నేర్చుకోవడం వల్ల విద్యార్థులు పరిశోధనా రంగం వైపు అడుగులు వేస్తారు. తద్వారా భారతదేశానికి భావి భారత శాస్త్రవేత్తలు తయారవుతారని శ్రీనివాస్ మాస్టారు బలంగా నమ్ముతారు.

ఈ సైన్స్ సెంటర్‌కు వచ్చిన విద్యార్థులు తొలుత ఎయిర్ కండిషనింగ్ హాల్‌లో డిజిటల్ స్క్రీన్‌పై ప్రయోగాలకు సంబంధించిన అంశాలు తెలుసుకుంటారు. ఆ తరువాత పాఠ్యాంశానికి సంబంధించిన పరికరాలతో ప్రయోగాలు నేర్పిస్తారు. ఈ సైన్స్ సెంటర్‌లో భౌతిక శాస్త్రానికి చెందిన అనేక మోడల్స్, జీవ శాస్త్రానికి చెందిన సముద్ర, మంచినీటి జీవుల స్పెసిమన్స్, అనేక రకాల సర్పాల స్పెసిమెన్స్, పరాన్న జీవుల స్పెసిమెన్స్, మొక్కలు, జంతువుల కణాలు, కణాంగ భాగాలను పరిశీలించేందుకు సూక్ష్మ దర్శినిలు, అలాగే రసాయన శాస్త్రానికి చెందిన వివిధ రకాల అణువుల మోడల్స్, ఆర్బిటాల్లా మోడల్స్, రకరకాల లవణాలు ఏర్పాటు చేశారు.

ఈ సైన్స్ సెంటర్‌ను విద్యార్థులే కాదు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు కూడా సందర్శించారు. వరంగల్ నిట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు పి.మధు, పి.మురళీకృష్ణ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా విద్యా శాఖ అధికారులతో పాటు విద్యా రంగానికి చెందిన అనేక మంది ప్రతినిధులు సందర్శించారు. ఆ స్థాయిలో శాస్త్ర, సాంకేతిక ప్రయోగాలకు కేంద్ర బిందువుగా ఈ సైన్స్ సెంటర్ నిలుస్తోంది.

ఈ సైన్స్ సెంటర్ కార్యనిర్వహణ విధానం ఏమిటంటే

- రాష్ట్రంలోని ఎక్కడి నుండైనా, ముఖ్యంగా సమీప జిల్లాల నుండి ఉన్నత పాఠశాలల ముందస్తు షెడ్యూల్ సెట్ల నుండి ప్రతిరోజూ 50 నుండి 100 మంది పాఠశాల విద్యార్థులతో కూడిన కొన్ని బ్యాచ్‌లు కేంద్రానికి చేరుకుంటాయి.
- మాస్టర్ రిసోర్స్ పర్సన్ బుద్ధ శ్రీనివాస్ ఆ సెషన్ కోసం ఒక నిర్దిష్ట సబ్జెక్టులో అప్పటికే సిద్ధం చేసిన ప్రతి ప్రయోగాన్ని నిర్వహించే విధానాన్ని ప్రదర్శిస్తారు. ఆ రోజు రూపొందించిన ప్రయోగాల పాఠ్యపుస్తక విషయాలపై క్లుప్త చర్చను అందిస్తారు.
- ఆ రోజు ప్రణాళిక చేయబడిన అన్ని ప్రయోగాలకు అవసరమైన పదార్థాలు, వస్తువులు, ఉపకరణం, సాధనాలు మొదలైన వాటిని ప్రతి విద్యార్థికి అందిస్తారు.
- విద్యార్థులు తమ స్వంత పరిశీలనలో పాఠాలు నేర్చుకుంటారు. సందేహాలను వారే పరిష్కరించుకుంటారు.
- కొత్త సబ్జెక్టులో కొత్త ప్రయోగాల సెట్‌ని కూడా ముందుగానే సిద్ధం చేస్తారు.

ప్రయోగాలు చేసిన ప్రతి విద్యార్థి తనని తాను భావి శాస్త్రవేత్తగా ఊహించుకునే కేంద్రాన్ని వదిలివెళ్తారు.


నిట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య ఈ కేంద్రాన్ని సందర్శించినప్పుడు ఎంతో ప్రశంసించారు. 'ఇది అన్ని పాఠశాల ప్రయోగశాలలు ఒకే చోట ఉన్న భావన కలిగించినట్లు' చెప్పారు. 'అత్యంత ప్రజాదరణ పొందిన సైన్స్ సెంటర్' అని కితాబు ఇచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'సైన్స్ కమ్యూనికేషన్ కార్యకర్తగా ప్రాథమిక, అనువర్తిత శాస్త్రాల పట్ల మక్కువ కలిగిన ఉపాధ్యాయుడిగా, నిట్ వరంగల్‌లోని బోధనా అభ్యాస కేంద్రం సమన్వయకర్త (రిటైర్డ్)గా ఈ సైన్స్ సెంటర్ ఫలాలను నేను స్పష్టంగా చూడగలను' అన్నారు. ఇలాంటి కేంద్రాలలో విద్యార్థులు అనుభవం, శిక్షణ పొందడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కూడా రామచంద్రయ్య చెప్పారు.

- 'విద్యార్థులు సైన్స్, టెక్నాలజీని ఒక కెరీర్‌గా తీసుకుంటారు.
- శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుంటారు. వారి రోజువారీ జీవితంలో హేతుబద్ధంగా లక్ష్యం చేసుకుంటారు.
- శాస్త్రాలు నేర్చుకోవడం కష్టమనే సాధారణ భయాలను తొలగించుకుంటారు. సృజనాత్మకంగా మారతారు.
- సర్. సివి రామన్ తరువాత గత 95 ఏళ్లుగా మనకు శాస్త్రాలలో నోబెల్ బహుమతులు లేవు. అద్భుతమైన ఆవిష్కరణలు చేయడానికి, రాబోయే రోజుల్లో నోబెల్ బహుమతుల ఆశను కలిగి ఉండటానికి అత్యంత ప్రతిభావంతులైన, వినూత్న శాస్త్రీయ మానవశక్తిని ఈ సెంటర్లు హామీ ఇస్తాయి.

ఈ కేంద్రాన్ని ఇంత సమర్థవంతంగా నిర్వహిస్తున్న బుద్ధ శ్రీనివాస్ అంకితభావం, కృషి వెలకట్టలేనిది' అని సెంటర్ నిర్వహణను, భవిష్యత్తు ఫలాలను రామచంద్రయ్య వివరించారు.

– జగదీశ్వరరావు జరజాపు

మరిన్ని సెంటర్లు రావాలి



లక్షలతో అక్షరాలను అవపోసన పట్టే ఈ ఆధునిక యుగంలో పేద మధ్య తరగతి విద్యార్థులకు ఇంత వెసులుబాటు ఇచ్చిన ఈ సెంటర్ కృషి ఎంతో గొప్పది. భారతదేశానికి గొప్ప శాస్త్రవేత్తలను అందించాలంటే ఇలాంటి సైన్స్ సెంటర్‌ల ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**– బిజె రవీంద్ర,
ప్రధానోపాధ్యాయులు,
ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,
పెద్దాపురం.**



ఇక్కడికి వచ్చిన విద్యార్థులే కాదు ఉపాధ్యాయులు కూడా ఈ కేంద్రంలో ఏర్పాటు చేసిన పరికరాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. వీటిలో చాలావరకు స్వయంగా తయారుచేసినవి అని తెలిసినప్పుడు నిర్వాహకుల కృషిని ప్రశంసించకుండా ఉండలేం.

**– తాటవర్తి కృష్ణమూర్తి,
భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
ఆర్‌బి కొత్తూరు.**




నేను నా స్నేహితులతో కలిసి ఈ సైన్స్ సెంటర్‌కి వెళ్ళినప్పుడు అనేక ప్రయోగాలు చేశాం. ఆ ప్రయోగాల గురించి మాకు అర్థమయ్యేలా చెప్పారు. ఇలా ప్రయోగాలు చేయించడం వల్ల మాకు ఎన్నో విషయాలు తెలిసాయి. ప్రయోగాలు చేయడం ద్వారా సైన్స్‌ని సులువుగా నేర్చుకోవచ్చని నాకు అర్థమైంది.

**– వి. యశస్విని,
8వ తరగతి,
వీర్రాజు మున్సిపల్ ఉన్నత పాఠశాల,
పెద్దాపురం.**



'థగ్ లైఫ్' చిత్రబృందం ముచ్చట్లు

కమల్ హాసన్ ప్రధాన పాత్రలో మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. త్రిష, అభిరామి హీరోయిన్లు. తాజాగా ఈ సినిమా నుంచి తొలిపాటను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చిత్రబృందం సినిమా విశేషాలు ముచ్చటించారు. కమల్ హాసన్ మాట్లాడుతూ '37 ఏళ్ల క్రితం నేను మణిరత్నం దర్శకత్వంలో 'నాయకన్'లో నటించాను. ఆయన అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలానే ఉన్నారు. ఏమాత్రం మార్పు రాలేదు. అది ఆయన గొప్పతనం. మేమిద్దరం కథ గురించి చర్చించుకునే సమయంలో 25 శాతం సినిమా అయిపోయినట్లు ఉంటుంది. ఏఆర్ రెహమాన్ సంగీతం ఎప్పుడూ నా మనసుకు దగ్గరగా ఉంటుంది. ఇండస్ట్రీలో శింబు లాంటి వ్యక్తి చాలా అరుదుగా ఉంటారు. తను నా స్నేహితుడు అని చెప్పడానికి గర్వపడుతున్నా. ఈ సినిమాలో భాగమైన అందరికీ కృతజ్ఞతలు. భారతీయ సినీ పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందుతోంది. 45 ఏళ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది' అన్నారు. మణిరత్నం మాట్లాడుతూ 'ఎన్నో ఏళ్ల తర్వాత కమల్‌హాసన్‌తో వర్క్ చేసే అవకాశం వచ్చింది. ఆయన గొప్ప నటుడని అందరికీ తెలిసిందే. సినిమాను ప్రేమిస్తారు. తన నటనతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకొని సినిమాలకు సరిహద్దులు ఉండవని నిరూపించారు. షూటింగ్ సమయంలో ఆయన నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాం' అన్నారు. 'ఈ చిత్రంలో అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉంది. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా' అని త్రిష చెప్పారు. 'కమల్ హాసన్ – మణిరత్నంలది హిట్ కాంబో. ఈ సినిమాలోని పాటల్లో ఒక మేజిక్ ఉంది. 4 నెలల నుంచి ఈ సినిమా పనుల్లో పూర్తిగా నిమగ్నమై ఉన్నాం. ఈ పాటలు మీరంతా ఎప్పుడెప్పుడు వింటారా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని ఏఆర్ రెహమాన్ మాట్లాడారు.



25న 'సారంగపాణి జాతకం' సినిమా విడుదల

ప్రియదర్శి కథానాయకుడిగా నటించిన 'సారంగపాణి జాతకం' సినిమా ఈనెల 25న విడుదల కానుంది. వాస్తవంగా ఈనెల 18న విడుదల కావాల్సివుంది. బయ్యర్ల కోరిక మేరకు ఈనెల 25న విడుదల చేయబోతున్నట్లుగా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ తెలిపారు. కథానాయకుడు ప్రియదర్శి, దర్శకుడు మోహన్‌కృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఈ సినిమా తెరకెక్కింది. శివలెంక కృష్ణప్రసాద్ మరికొన్ని విషయాలు తెలిపారు. 'మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్‌టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఫస్ట్‌కాపీతో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఈనెల 25న మీకు రెట్టింపు ఆనందాన్ని కల్గించే విధంగా మా 'సారంగపాణి జాతకం' థియేటర్లలో విడుదల కానుంది' అని వివరించారు. రూప కొడువాయూర్ కథానాయిక. నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్‌కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్‌రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి, తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు.

పంజాబ్ చేతిలో బెంగళూరు చిత్తు

- కదం తొక్కిన కింగ్స్ బౌలర్లు
- చతికిలపడ్డ ఛాలెంజర్స్ బ్యాటర్లు

బెంగళూరు: వర్షం కారణంగా చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో పంజాబ్ బౌలర్లు సమిష్టిగా చెలరేగారు. అర్ష్‌దీప్, చాహల్, జాన్సెన్, హర్‌ప్రీత్ బ్రార్ రెండేసి వికెట్లతో కదం తొక్కారు. వర్షం కారణంగా 14ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) 95పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ రజత్ పటీధర్(23), టిమ్ డేవిడ్(48నాటౌట్; 5ఫోర్లు, 3సిక్సర్లు) మినహా మిగిలిన బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు 12.1 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్లు ప్రియాన్ష ఆర్యా(16), ప్రభ్‌సిమ్రన్ (13)కి తోడు, శ్రేయస్ అయ్యర్(7), ఇంగ్లిస్(14) నిరాశపరిచారు. కానీ వాథేర(33నాటౌట్; 19బంతుల్లో 3ఫోర్లు, 3 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పంజాబ్ జట్టు మరో 11బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. బెంగళూరు బౌలర్లు హేజిల్‌వుడ్‌కు మూడు, భువనేశ్వర్‌కు రెండు వికెట్లు దక్కాయి.



పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
ఢిల్లీ	6	5	1	10	+0.74
పంజాబ్	7	5	2	10	+0.30
గుజరాత్	6	4	2	8	+1.08
బెంగళూరు	7	4	3	8	+0.44
లక్నో	7	4	3	8	+0.08
కోల్‌కతా	7	3	4	6	+0.54
ముంబయి	7	3	4	6	+0.23
రాజస్తాన్	7	2	5	4	-0.71
సన్‌రైజర్స్	7	2	5	4	-1.21
చెన్నై	7	2	5	4	-1.27

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్ రన్‌రేట్

బెంగళూరులో భారీ వర్షం

ఐపిఎల్ సీజన్-18లో తొలిసారి వర్షం కారణంగా ఒక మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబి), పంజాబ్ కింగ్స్‌ల జట్ల మధ్య ఎం. చిన్నస్వామి స్టేడియంలో శుక్రవారం జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో షెడ్యూల్ ప్రకారం రాత్రి 7.00 గంటలకు టాస్ వేయాల్సి ఉండగా.. 9.00గంటలకు టాస్ వేశారు. టాస్ నెగ్గిన పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ముఖాముఖి రికార్డులో పంజాబ్ 17 విజయాలు సాధించగా.. ఆర్సీబి 16 మ్యాచుల్లో విజేతగా నిలిచింది.

స్కోర్‌బోర్డు...

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (సి)ఇంగ్లిస్ (బి)అర్ష్‌దీప్ 4, కోహ్లి (సి)జాన్సెన్ (బి)అర్ష్‌దీప్ 1, రజత్ పటీధర్ (సి)బార్ట్‌లెట్ (బి)చాహల్ 23, లివింగ్‌స్టోన్ (సి)ప్రియాన్ష ఆర్యా (బి)బార్ట్‌లెట్ 4, జితేశ్ శర్మ (సి)వథేరా (బి)చాహల్ 2, కృనాల్ పాండ్యా (సి అండ్ బి)జాన్సెన్ 1, టిమ్ డేవిడ్ (50నాటౌట్), మనోజ్ (ఎల్‌బి)జాన్సెన్ 1, భువనేశ్వర్ కుమార్ (సి)బార్ట్‌లెట్ (బి)హర్‌ప్రీత్ బ్రార్ 4, యశ్ దయాల్ (ఎల్‌బి)హర్‌ప్రీత్ బ్రార్ 0, హేజిల్‌వుడ్ (నాటౌట్) 0,

వికెట్ల పతనం: 1/4, 2/21, 3/26, 4/32, 5/33, 6/41 7/42, 8/63, 9/63. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 3-0-23-2, బార్ట్‌లెట్ 3-0-26-1, జాన్సెన్ 3-0-10-2, చాహల్ 3-0-11-2, హర్‌ప్రీత్ బ్రార్ 2-0-25-2.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష ఆర్యా (సి)టిమ్ డేవిడ్ (బి)హేజిల్‌వుడ్ 16, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (సి)టిమ్ డేవిడ్ (బి)భువనేశ్వర్ 13, శ్రేయస్ అయ్యర్ (సి)జితేశ్ శర్మ (బి)హేజిల్‌వుడ్ 7, జోస్ ఇంగ్లిస్ (సి)సుయేశ్ శర్మ (బి)హేజిల్‌వుడ్ 14, వథేరా (నాటౌట్) 33, శశాంక్ సింగ్ (సి)సాల్ట్ (బి)భువనేశ్వర్ 1, స్టొయినీస్ (నాటౌట్) 7, అదనం 7. (12.1ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 98పరుగులు. **వికెట్ల పతనం:** 1/22, 2/32, 3/52, 4/52, 5/81 **బౌలింగ్:** భువనేశ్వర్ 3-0-26-2, యశ్ దయాల్ 2.1-0-18-0, హేజిల్‌వుడ్ 3-0-14-3, కృనాల్ 1-0-10-0, సుయాశ్ 3-0-25-0.

ఐపిఎల్‌లో నేడు

గుజరాత్ టైటాన్స్ × ఢిల్లీ క్యాపిటల్స్
వేదిక: అహ్మదాబాద్; మ. 3.30గం॥లకు

రాజస్తాన్ రాయల్స్ × లక్నో సూపర్ జెయింట్స్
వేదిక: జైపూర్; రా. 7.30గం॥లకు




నిక్ జోనస్ నటనకు నమ్రత అభినందనలు

టాలీవుడ్ కథానాయకుడు మహేష్‌బాబు కుటుంబం ఇటీవల ఇటలీ టూర్‌కు వెళ్లింది. అక్కడ ప్రియాంకా చోప్రా భర్త, సింగర్, నటుడు నిక్ జోనస్ 'ద లాస్ట్ ఫైవ్ ఇయర్స్' షోకు నమ్రత హాజరయ్యారు. కూతురు సితార, తనయుడు గౌతమ్‌తో కలిసి ఆ షోకు ఆమె వెళ్లారు. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో పోస్ట్‌చేశారు. 'ద లాస్ట్ ఫైవ్ ఇయర్స్' నాటకంలో నిక్ జోనస్ నటన అద్భుతంగా ఉందని ఆమె కొనియాడారు. ఈ షోకు ప్రత్యేకంగా ఆహ్వానించినందుకు ప్రియాంకాచోప్రాకు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి ప్రియాంక స్పందిస్తూ 'మీ సమయం సంతషకరంగా సాగినందుకు సంతోషం' అని ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇకపోతే మహేష్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయిక. ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ ఇటీవలే ఒడిశాలో పూర్తయ్యింది. త్వరలోనే రెండో షెడ్యూల్ ప్రారంభం కానుంది.

మే 9న సమంత బ్యానర్‌లో కొత్త సినిమా విడుదల

సమంత నిర్మాణ సంస్థ ట్రా లా లా మూవీ పిక్చర్స్ రూపొందిస్తోన్న తొలి చిత్రం 'శుభం'. కామెడీ హారర్ మూవీగా ఈ సినిమా తెరకెక్కుతోంది. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియా కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండెపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. వసంత్ మారిగంటి కథను అందించిన ఈ సినిమాను ప్రవీణ్ కండ్రెగుల తెరకెక్కించారు. ఈ సినిమా మే 9వ తేదీ విడుదల చేయబోతున్నట్టు సమంత తెలిపారు. ఈ చిత్రానికి వివేక్ సాగర్ నేపథ్య సంగీతం అందించారు.





సూపర్‌కప్ క్వార్టర్స్‌కు మోహన్ బగాన్

కోల్‌కతా: సూపర్‌కప్-2025 క్వార్టర్‌ఫైనల్లోకి మోహన్ బగాన్ సూపర్ జెయింట్స్ జట్టు దూసుకెళ్లింది. షెడ్యూల్ ప్రకారం ఛర్చిల్ బ్రదర్స్‌తో 20న ప్రి క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ ఛర్చిల్ బ్రదర్స్ జట్టు మ్యాచ్‌నుంచి వైదొలిగింది. దీంతో మోహన్ బగాన్ జట్టును విజేతగా ప్రకటిస్తున్నట్లు ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్(ఎఐఎఫ్‌ఎఫ్) శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. మోహన్ బగాన్ జట్టు చివరిసారిగా ఈస్ట్ బెంగాల్‌తో తలపడి 3-1గోల్స్ తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాతి నాలుగు మ్యాచుల్లో మూడు మ్యాచుల్లో గెలిచి ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకొని ప్రి క్వార్టర్స్‌కు చేరింది.

భారత మహిళల హాకీజట్టులో పూజకు చోటు



భువనేశ్వర్: భారత మహిళల హాకీజట్టులో వారణాసికి చెందిన 21ఏళ్ల పూజ యాదవ్ చోటు దక్కించుకుంది. వారణాసిలోని పూర్వాంచ్‌నుంచి భారత హాకీ జట్టులో చోటు దక్కించుకున్న తొలి ప్లేయర్‌గా పూజ యాదవ్ నిలిచింది. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే 26మంది భారత హాకీ బృందంలో పూజ యాదవ్ ఒకరు ఈ సిరీస్‌లో భాగంగా భారత హాకీజట్టు ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో పాల్గొనుంది. ఏప్రిల్ 26నుంచి మే 4 వరకు పెర్త్ హాకీ స్టేడియంలో నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. మార్చి నుంచి బెంగళూరులోని సాయ్ జాతీయ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న పూజకు అనూహ్యంగా భారత జట్టులో చోటు దక్కడం విశేషం. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ.. అంతర్జాతీయ హామీ పోటీల్లో చోటు దక్కడం కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. 2015నుంచి హాకీ పోటీల్లో శిక్షణ తీసుకుంటున్న పూజ.. జూనియర్ జాతీయ పోటీల్లో చాలాసార్లు చోటు కోల్పోయింది. 2025లో తొలిసారి సీనియర్ మహిళల హాకీ జట్టులో చోటు దక్కడంతో హర్షం వ్యక్తం చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68